teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 86 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 18 జూలై 2024 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## విడుదల కానున్న రాష్ట్రపతి ప్రసంగం సంకలనం



న్యూ ఢిల్లీ, జులై 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పదవీ బాధ్యతలు చేపట్టిన మొదటి సంవత్సరం నుండి 75 ముఖ్యమైన ప్రసంగాలను సంకలనం చేసిన వింగ్స్ టు అవర్ హెూప్స్ %-% వాల్యూమ్ 1 పుస్తకం న్యూఢిల్లీలో విడుదల కానుంది. సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమక్షంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ-బుక్‌ను విడుదల చేయనున్నారు. ప్రచురణ విభాగం ఈ పుస్తకాన్ని ప్రచురించింది. ఈ పుస్తకాన్ని హిందీ, ఇంగ్లీషు భాషల్లో విడుదల చేయనున్నారు.

# సాగు చేయని భూములపై ప్రభుత్వ సమగ్ర సర్వే

రాష్ట్రంలో వ్యవసాయ భూములుగా నమోదై సాగు చేయకుండా ఉన్న భూములపై ప్రభుత్వం సమగ్ర సర్వే చేయిస్తోంది. తొలుత ఐదు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమం చేపట్టింది. కామారెడ్డి, హనుమకొండ, ఖమ్మం, కరీంనగర్, సంగారెడ్డి జిల్లాల్లో వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈవోలు), పంచాయతీ కార్యదర్శులు, అందుబాటులో ఉన్న డీఆర్‌డీవో సిబ్బంది ఈ వివరాలు సేకరిస్తున్నారు.

### పైలట్ ప్రాజెక్టుగా ఐదు జిల్లాల్లో వివరాల సేకరణ
### ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శుల క్షేత్రస్థాయి పరిశీలన
### రైతుభరోసా పథకం అమలు కోసమేనని రైతుల్లో చర్చ



తెలంగాణ బ్యూరో, జులై 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా పథకాన్ని అమలు చేసేందుకు అభిప్రాయ సేకరణ చేస్తున్న నేపథ్యంలో సాగుచేయని భూములపై ఆరా తీస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే ప్రతి సీజన్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో క్రాప్ బుకింగ్ చేస్తున్నారు. ఏ గ్రామంలో ఏ సర్వే నంబరులో ఏ రైతు ఏ పంట సాగు చేస్తున్నారనే వివరాలను క్రాప్ బుకింగ్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. అయితే ధరణి రికార్డుల ప్రకారం రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల్లో వ్యవసాయ భూములు ఉన్నాయి. కానీ, క్రాప్ బుకింగ్‌కు వచ్చేసరికి వానాకాలంలో కోటి 25 లక్షల ఎకరాల వరకు సాగవుతుండగా, యాసంగిలో 75 లక్షల ఎకరాలు దాటడంలేదు. మరోవైపు





## రైతు రుణమాఫీ డబ్బుల జమపై సర్కార్ కీలక ప్రకటన

### ఈ నెల 18నాటికీ 1లక్ష లోపు రుణం మాఫీ చేస్తాం

హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కర్ రాష్ట్రంలోని రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని వెల్లడించింది. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా రూ. లక్షలోపు ఉన్న అన్నదాతల అకౌంట్లో ఈ నెల 18 సాయంత్రంలోపు డబ్బులు జమ చేస్తామని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలోని 70లక్షల మంది రైతులకు

మిగతా 2 లో



## విద్యా హక్కు చట్టం అమలుపై వివరణ కోరిన హైకోర్టు

ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

.. వివరాలు 2లో



## నైనీ బొగ్గు బ్లాక్‌కు పనులు వేగంగా పూర్తి చేయాలి

డిప్యూటీ సీఎం భట్టి అధికారులకు దిశా నిర్దేశం

.. వివరాలు 2లో



## ఐటీ కంపెనీలకు ఆర్టీసీ అద్దె బస్సులు

### ఆర్టీసీ సంస్థ పరంగా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాం
### ఐటీ కంపెనీలకు ఎం.డి సజ్జనార్ హామీ
### కంపెనీలతో సంప్రదింపులకు ప్రత్యేక నోడల్ అధికారి

హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్): ఐటీ ఉద్యోగులకు మెరుగైన మౌలిక వసతులను కల్పించేందుకు ఐటీ కంపెనీలు ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తూనే ఉంటాయి. ఒక ఐటీ ఉద్యోగి ఇంటి నుంచి ఆఫీసు వచ్చే వరకు అవసరమైన ఏర్పాట్లను కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తున్నాయి. ప్రస్తుతం, ఐటీ కారిడార్‌లో ప్రైవేటు వాహనాలకు తోడు ఐటీ కంపెనీలు హైర్ చేసుకున్న కార్లు అధికంగా ఉండటంతో నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారాయి. ఇదే విషయమై ఐటీ కంపెనీల ఫెసిలిటీ

మిగతా 2 లో

## సమ్మక్క బరాజ్ వద్ద పెరుగుతున్న నీటిమట్టం

74.50 మీ. ఎత్తుకు చేరుకున్నట్లు అధికారుల వెల్లడి

మరోవైపు మేడిగడ్డ (లక్ష్మి) బరాజ్‌కు భారీగా వరద

.. వివరాలు 2లో




## వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

రాగల 5రోజులు తెలంగాణలో అతిభారీ వర్షాలకు అవకాశం


ఈ మేరకు వాతావరణశాఖ ఈ మేరకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ

హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో నిజామాబాద్, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం

మిగతా 2 లో

## నేటి నుంచి ప్రారంభం కానున్న డీఎస్సీ 2024 పరీక్షలు

పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాట్లు



హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన డీఎస్సీ 2024 పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2017 జూలైలో తొలిసారి డీఎస్సీ పరీక్ష నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ ఏడేళ్లకు నిర్వహిస్తున్న రెండో పరీక్ష

మిగతా 2 లో

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయబోమని డీఎస్సీ అభ్యర్థుల ప్రతిజ్ఞ

పరీక్ష వాయిదాకు అభ్యర్థించినా, ఆందోళనలు చేసినా పట్టించుకోవడం లేదు

ఆవేదన వ్యక్తం చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులు




తెలంగాణ బ్యూరో, జులై 17 (తీన్మార్ న్యూస్): పరీక్ష వాయిదా వేయాలంటూ అభ్యర్థించినా.. ఆందోళనలు చేసినా.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై డీఎస్సీ అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాక ముందు రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో, స్థానిక

మిగతా 2 లో

## కేసీఆర్ మాటలతో.. పూరి జగన్నాథ్ పాట

పాటపై కేసీఆర్ అభిమానులు ఫైర్

కేసీఆర్ మాటలను వెంటనే తొలగించాలని డిమాండ్



తెలంగాణ బ్యూరో, జులై 17 (తీన్మార్ న్యూస్): ఎంత కండకావరం పూరి జగన్నాథ్. కల్లు కంపౌండ్ పాటలో కేసీఆర్ మాటలు పెడతావా అని కేసీఆర్ అభిమానులు ఫైర్ అవుతున్నారు. ఆ పాటలోని కేసీఆర్ మాటలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా డబుల్ ఇస్మార్ట్ అనే సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఇటీవలే

మిగతా 2 లో



## రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల వాడి వేడి

చర్చనీయాంశంగా మారుతున్న దేవాదాయశాఖ ఉద్యోగుల బదిలీలు

తెలంగాణ బ్యూరో, జులై 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో బదిలీల వాడి వేడి కొనసాగుతుండగా దేవాదాయ శాఖ ఉద్యోగుల బదిలీ మాత్రం చర్చనీయాంశంగా మారింది. అయితే ఉద్యోగులతో పాటు అర్చకులను కూడా బదిలీ చేసేందుకు కసరత్తు చేస్తుండగా ఇప్పటికే అర్చక సంఘాల

మిగతా 2 లో

# రైతు రుణమాఫీ డబ్బుల జమపై సర్కార్ కీలక ప్రకటన

**మొదటి పేజీ తరువాయి**

రుణాలున్నాయని వారిలో 6.36లక్షల మందికి రేషన్ కార్డులు లేవని తెలిపారు. అయినా కూడా వారికి కూడా రుణమాఫీ వర్తిస్తుందని సీఎం క్లారిటీ ఇచ్చారు. రైతులకు రేషన్ కార్డులు లేకున్నా సరే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేయాలని బ్యాంకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రైతులకు అన్యాయం జరగనివ్వకూడదన్నారు. రాష్ట్రంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకం ఆధారంగానే రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని కేవలం కుటుంబ వివరాలను గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డ్ నిబంధన విధించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రైతులకు రేషన్ కార్డులు లేకున్నా సరే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేయాలని బ్యాంకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రైతులకు అన్యాయం జరగనివ్వకూడదన్నారు. రాష్ట్రంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకం ఆధారంగానే రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని కేవలం కుటుంబ వివరాలను గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డ్ నిబంధన విధించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.

ఈరోజు ఉదయం 11 గంటలకు జిల్లా బ్యాంకర్లతో కలెక్టర్ల సమావేశం నిర్వహించాలని సీఎం ఆదేశించారు. సాయంత్రం 4గంటలకు లక్ష వరకు రుణమాఫీ నిధులను రైతుల అకౌంట్లోకి జమ అవుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మేరకు గురువారం రైతుల అకౌంట్లో నగదు జమ అయిన తర్వాత రుణమాఫీ లబ్దిదారులతో సంబురాల జరపాలని వీటికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# విద్యా హక్కు చట్టం అమలుపై వివరణ కోరిన హైకోర్టు

హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్): విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1) (సీ) లో పేర్కొన్న విధంగా ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు ఎన్ని ఇచ్చారు. చట్టం అమలుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. 2009లో ఈ చట్టం అమలులోకి వచ్చినా ఇప్పటికీ 25 శాతం ఉచిత సీట్లను ఇవ్వడం లేదని 2020లోనే హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. మంగళవారం ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ రాష్ట్రంలో ఈ చట్టం అమలుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, మార్గదర్శకాలు లేవని పేర్కొన్నారు. దీంతో విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 2 (ఎన్)లో పేర్కొన్న ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఎన్ని ఉచిత సీట్లు ఇచ్చారో చెప్పాలని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డిని ధర్మాసనం ప్రశ్నించింది. సెక్షన్ 12(1)(సీ) అమలుపై రెండు వారాల్లో నివేదిక సమర్పించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# నైనీ బొగ్గు బ్లాక్‌కు పనులు వేగంగా పూర్తి చేయాలి

హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్): సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్‌కు సంబంధించి ఇంకా మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసి నాలుగు నెలల్లో గని నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం సచివాలయంలో నైనీ బొగ్గు బ్లాకు పై ఇంధన శాఖ కార్యదర్శిరోనాల్డ్ రోస్, సింగరేణి ఎన్.బలరామ్, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. 135 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణి తొలిసారిగా తెలంగాణ వెలుపల చేపడుతున్న ప్రాజెక్టు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ, కంపెనీ ప్రతిష్టను పెంచేలా మైనింగ్ చేపట్టాలన్నారు. స్థానికుల సంక్షేమాన్నిదృష్టిలో ఉంచుకొని పని చేయాలని సూచించారు. నైనీ బొగ్గు బ్లాక్‌కు ఇప్పటికే అన్ని అనుమ తులు లభించాయి. ఈ నేపథ్యంల సింగరేణికి ఆ రాష్ట్ర అటవీశాఖ ద్వారా బదలాయించిన 783.27 హెక్టార్ల అటవీ స్థలంలో చెట్ల లెక్కింపు, వాటి తొలగింపు, తదుపరి ఆ స్థలం అప్పగింత పై ఒడిశా ముఖ్య మంత్రి సాను కూలంగా స్పందించారు. కావున ఆ రాష్ట్ర అటవీశాఖతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపాలని ఆయన సింగరేణి సంస్థను ఆదేశించారు. అలాగే నిర్వాసిత గ్రామ ప్రజలకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, సీఎస్ఆర్ పనులు, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కాలక్రమ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు.

# వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

**మొదటి పేజీ తరువాయి**

జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా నవీపేటలో 154 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది. జానకంపేట, ఎడపల్లిలో 120 మిల్లీమీటర్లు, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో దహెగాంలో 137 మిల్లీమీటర్లకుపైగా వర్షం కురిసింది. ఈ క్రమంలో రాగల ఐదురోజులు తెలంగాణలో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 19 నాటికి పశ్చిమ మధ్య ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం పేర్కొంది. బుధవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ ఈ మేరకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. గురువారం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. ఆదిలాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, మన్మకొండ, జనగాం, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నెల 21 వరకు ఉత్తర తెలంగాణతో పాటు పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యే ఛాన్స్ ఉందని వివరించింది.

# సమ్మక్క బరాజ్ వద్ద పెరుగుతున్న నీటిమట్టం



ములుగు, జులై 17 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. బుధవారం ఎగువ నుంచి 86,630 క్యూసెక్కుల వరద వస్తుండటంతో నీటిమట్టం 74.50 మీటర్ల ఎత్తుకు చేరుకున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బరాజ్‌లోని 52 గేట్లను ఎత్తి 86,047 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కాగా, ఎగువన ఉన్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని ఫేస్ 3లో ఉన్న రెండు మోటర్లతో రోజుకు 583 క్యూసెక్కుల నీటిని భీం ఘనపురం రిజర్వాయర్‌లోకి పంపింగ్ చేస్తున్నట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు. మరోవైపు మేడిగడ్డ (లక్ష్మీ) బరాజ్‌కు భారీగా వరద వస్తున్నది. ఎగువన ఉన్న మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత నది ద్వారా బుధవారం 49,500 క్యూసెక్కుల వరద రాగా, బరాజ్‌లోని మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విదులుతున్నారు. ప్రవాహ తీవ్రతను భారీ నీటి పారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా ప్రవాహ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# సాగు చేయని భూములపై ప్రభుత్వ సమగ్ర సర్వే

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్రంలో శాశ్వత బీడు భూముల జాబితాలో 18.56 లక్షల ఎకరాలు ఉన్నాయి. వీటిలో రాళ్లు, రప్పలు, ముళ్లకంపలు ఉన్నప్పటికీ వ్యవసాయ భూముల జాబితాలో ఉండటంతో ప్రభుత్వం రైతుబంధు సాయం అందజేసింది. కాగా, ఏఈవోలు చేపట్టే క్రాప్ బుకింగ్‌లో ఇలాంటి భూములను నో క్రాప్ జాబితాలో రాస్తున్నారు. ప్రతి సీజన్‌లో ఈ భూములు నో క్రాప్ జాబితాలోనే ఉంటున్నాయి. అలాంటి వాటిపై ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేయిస్తోంది. కరీంనగర్, హనుమకొండ, ఖమ్మం, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టు కింద సర్వే చేస్తున్నారు. అయితే పంట వేయని భూముల వివరాలను రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయం నుంచే పంపించారు. ఉదాహరణకు కామారెడ్డి జిల్లాలో 35,368 సర్వే నెంబర్లను సర్వే కోసం ఇచ్చారు. ఈ సర్వే నంబర్లలో 15,075 ఎకరాల విస్తీర్ణంలో భూమి ఉంది. దీనిపై ఏఈవో, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి సర్వే చేపట్టారు. ఇప్పటికే 35,365 సర్వే నంబర్లలో 15,068 ఎకరాల భూమిని పరిశీలించారు. ఇందులో 8,534 ఎకరాల్లో పంటలు వేస్తున్నారని, 6,535 ఎకరాల్లో సాగు చేయడంలేదని తేలింది. ఈ వివరాలను రాష్ట్ర కార్యాలయానికి పంపించారు. ఇదే పద్ధతిలో మరో 4జిల్లాల్లో కూడా సర్వే సాగుతోంది. అయితే మొత్తం సర్వే నంబర్లపై కాకుండా కేవలం ఎంపిక చేసిన సర్వే నంబర్లపైనే ఈ సర్వే జరుగుతోంది. ఈ వారంలో సర్వే పూర్తయ్యే అవకాశాలున్నాయి.




# ఐటీ కంపెనీలకు ఆర్టీసీ అద్దె బస్సులు

**మొదటి పేజీ తరువాయి**

మేనేజర్లతో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌తో చర్చించింది. హైదరాబాద్‌లో ఐటీ రంగం దినదినం అభివృద్ధి చెందుతుండటంతో లక్షలాది మంది ఉద్యోగ రిత్యా నగర నలుమూలల నుంచి ఐటీ కారిడార్‌లోని కంపెనీలకే వచ్చి పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో లక్షలాది వాహనాలు ఐటీ కారిడార్‌కు వచ్చి వెళ్తున్నాయి. కాగా, ఐటీ కారిడార్‌కు మెట్రో సౌకర్యం ఉండటంతో కొందరు ఐటీ ఉద్యోగులు మెట్రోలోనే రాకపోకలు సాగిస్తున్నారు. అయినా, ఐటీ కారిడార్లలో ఎక్కడ చూసినా వాహనాల రద్దీ గణనీయంగా ఉంటోంది. ఈ నేపథ్యంలోనే కార్లకు బదులుగా ఎక్కువ మంది ప్రయాణం చేసేందుకు వీలుండే బస్సులను ఐటీ కంపెనీల నుంచి నడపడం ద్వారా కొంత మేరకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేందుకు అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమైంది. ఇదే విషయాన్ని ఇటీవలే ఐటీ కంపెనీలకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొని ఆర్టీసీ ఎం.డి సజ్జనార్ దృష్టికి తీసుకువెళ్లారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారు.

### ఐటీ కంపెనీలతో చర్చించేందుకు

ఐటీ కంపెనీలకు ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇవ్వడంపై ఆర్టీసీ సంస్థ పరంగా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తామని ఎం.డి సజ్జనార్ హామీ ఇచ్చారు. ఆర్టీసీ తరపున ఐటీ కంపెనీలతో చర్చించేందుకు ఒక నోడల్ అధికారిని నియమిస్తామని చెప్పారు. ఐటీ కంపెనీల ఫెసిలిటీ మేనేజర్లు తమకు ఎన్ని బస్సులు అవసరం ఉన్నది? ఏయే మార్గాల్లో నడపాలన్న విషయాలను నోడల్ అధికారులతో మాట్లాడి, ఆర్టీసీ బస్సులను హైర్ చేసుకోవచ్చని ఐటీ కంపెనీల ప్రతినిధులకు సూచించారు. ఐటీ కారిడార్‌లోని ప్రధాన ప్రాంతాలైన మాదాపూర్, రాయదుర్గం, కొండాపూర్, గచ్చిబౌలి, ఫైనాన్సియల్ డిస్ట్రిక్, నానక్‌రాంగూడ, పుప్పాల్‌గూడ, కోకాపేట ప్రాంతాల్లో సుమారు 1500లకు పైగా ఐటీ కంపెనీలు ఉండగా, అందులో 150 నుంచి 250 కంపెనీల్లో 10 వేల నుంచి మొదలు కొని 20 వేల మంది దాకా ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు ఆయా కంపెనీలు తమ ఉద్యోగుల కోసం ప్రైవేట్ ట్రావెల్ ఏజెన్సీలతో కలిసి మినీ బస్సులు, 5,7 సీటర్ కార్లను అద్దెకు తీసుకుంటున్నాయి. వీటికి బదులుగా ఆర్టీసీ బస్సులను ఐటీ కంపెనీ ప్రాంగణాల నుంచి నడిపితే కార్ల సంఖ్య తగ్గడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలు తగ్గుముఖం పట్టేందుకు అవకాశం ఉంటుందని ఓ ఐటీ కంపెనీ ఫెసిలిటీ మేనేజర్ తెలిపారు.

### ట్రాఫిక్ రద్దీ నియంత్రణపై సంయుక్త కార్యాచరణ

ఐటీ కారిడార్‌లో ఉద్యోగుల భద్రతతో పాటు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు పోలీసులు, ఐటీ కంపెనీలతో సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ పనిచేస్తోంది. ఇప్పటికే మహిళల కోసం ఉచితంగా షీ షెటిల్ పేరుతో ఐటీ కారిడార్‌లోనే తిరిగేలా ప్రైవేటు బస్సులను నడుపుతున్నారు. అయితే ఇవీ ఐటీ ఉద్యోగుల ప్రయాణ అవసరాలను పూర్తి స్థాయిలో తీర్చడం లేదు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ కోసం ఆర్టీసీతో కలిసి సంయుక్త కార్యాచరణ రూపొందించడం ద్వారా నగర నలుమూలల నుంచి ఆర్టీసీ బస్సులను ఐటీ కారిడార్‌కు నడిపేలా చర్యలు తీసుకుంటామని ఐటీ కంపెనీ నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ పోలీసులతో భద్రతా పరమైన అంశాలపై పనిచేస్తుండగా, ఇక నుంచి రవాణా వ్యవస్థలపైనా ప్రధానంగా దృష్టి సారిస్తామని, ఆర్టీసీతో కలిసి ప్రజా రవాణా వ్యవస్థ ఐటీ ఉద్యోగులకు అనుకూలంగా ఉండేలా చూస్తామని తెలిపారు.

# కేసీఆర్ కేసు తీర్పుపై బీఆర్ఎస్ ట్వీట్ కు టికాంగ్రెస్ కౌంటర్ ట్వీట్

**అరబుర్ర అని ట్రోల్ చేసే వారి అభిప్రాయాన్ని నిజం చేస్తున్నారు**

**కాంగ్రెస్ ట్వీట్ పై కేటీర్ సంచలన వాఖ్యలు**



తెలంగాణ బ్యూరో, జులై 17 (తీన్మార్ న్యూస్): కేటీఆర్ సుప్రీం తీర్పులో అసలు విషయాన్ని దాచేసి, అర బుర్ర అని మిమ్మల్ని ట్రోల్ చేస్తున్న వారి అభిప్రాయాన్ని నిజం చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ విమర్శించింది. కేసీఆర్ కేసు విషయంలో తీర్పుపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ట్వీట్ కు టి కాంగ్రెస్ కౌంటర్ ఇచ్చింది. ఈ సందర్భంగా కేటీఆర్ ఫేక్ ప్రచారాలు చేయడంలో మీరు గోబెల్ ను మించి పోయారని, ఆ విషయంలో మీరు ఒక వర్గానికి ఇన్సిరేషన్ అని విమర్శలు చేసింది. అలాగే సుప్రీం తీర్పులో అసలు విషయాన్ని ఉద్దేశపూర్వకంగా దాచేసి మీరు దోచేసిన దానిపై విచారణ ఖాయమన్న విషయాన్ని వదిలేశారని ఆరోపించింది. ఈ విషయంలో అర బుర్ర అని మిమ్మల్ని ట్రోల్ చేసే వారి అభిప్రాయాన్ని నిజం చేస్తున్నారు. అని సంచలన వ్యాఖ్యలు చేసింది. అలాగే విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో అక్రమాలపై విచారణకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపింది. ఆ విషయాన్ని దాచేస్తే ఎట్లా అంటూ విచారణ ఆగదు, నిజం నిగ్గు తేలకుండా ఉండదని ఎక్స్ ద్వారా తెలిపింది. కాగా విద్యుత్ కమీషన్ రద్దు కోరుతూ కేసీఆర్ వేసిన పిటీషన్ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు విషయంలో కేటీఆర్ ట్విట్టర్ లో స్పందిస్తూ కాంగ్రెస్ పై పలు విమర్శలు చేశారు.

# రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల వాడి వేడి

**మొదటి పేజీ తరువాయి**

నుండి వ్యతిరేకత రావడం మొదలయ్యింది. మరోవైపు దేవాదాయ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారంటూ భద్రాచలం అర్చకులు ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించగా అర్చకుల బదిలీలపై స్టే ఇవ్వడం మూడు వారాల్లో సమాధానాలు ఇవ్వాలని సంబంధిత శాఖను ఆదేశించిన వ్యవహారం ఇప్పుడు దేవాదాయ శాఖలో చర్చనీ అంశంగా మారింది. ఇక పరిపాలన పరమైన ఉద్యోగులను మాత్రం బదిలీ చేస్తామని మొదటి నుండి చెబుతున్నట్లుగానే 40% మంది ఉద్యోగుల బదిలీలకు కసరత్తు పూర్తయింది. ఇక రాజన్న ఆలయంలో మొత్తం 214 మంది ఉద్యోగులు ఉండాల్సి ఉండగా 70 మంది ఖాళీలు ఉన్నాయి. 144 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తుండగా మీరు వివరాలను ఇప్పటికే దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు పంపారు. ఈ నివేదికను ఆధారంగా చేసుకొని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు క్యాడర్ స్ట్రెంత్ ను గుర్తించి బదిలీ అయ్యే క్యాడర్ వివరాలను వేములవాడ రాజన్న ఆలయ పరిపాలన కార్యాలయానికి పంపినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. పరిపాలన పరమైన ఇబ్బందులు తలెత్తకుండా బదిలీ అయిన వారిని వెంటనే రిలీవ్ చేసి కొత్త వారిని తీసుకుంటామని వినోద్ రెడ్డి తెలిపారు. పరిపాలన పరంగా ఇబ్బందులు కలగకుండా వెంటనే రిలీవ్ చేసి వచ్చే శ్రావణమాసం సందర్భంగా ఇందుకు అనుగుణంగా ఏర్పాటు చేసుకుంటాం. బదిలీ ప్రక్రియను కూడా ఇప్పటికే నోటీసు బోర్డు ద్వారా ఉద్యోగులకు తెలియజేశాం.

### ఆరు ప్రధాన దేవాలయాలుగా యూనిట్

రాష్ట్ర దేవాదాయ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రస్తుతానికి 6ఏ పరిధిలోని దేవాలయాలను ఒక యూనిట్గా చేసి బదిలీ ప్రక్రియ నిర్వహించనున్నారు. ఇందులో వేములవాడ, యాదగిరిగుట్ట, కొండగట్టు, కొమురవెల్లి, భద్రాచలం, బాసర దేవాలయాలను కలిపి ఆరు దేవాలయాలుగా యూనిట్ ఏర్పాటు చేశారు. ఈ ఆలయాల్లో పనిచేస్తున్న వారు ఆప్షన్ల ద్వారా ఈ ఆరు దేవాలయాలలో ఎక్కడికైనా బదిలీ జరగవచ్చు అని తెలుస్తుంది.

# రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్‌గా నేరెళ్ల శారద

**బుద్ధ భవన్ ఛైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన శారద**

హైదరాబాద్, జులై 17 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్‌గా నేరెళ్ల శారద బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు హైదరాబాద్ బుద్ధ భవన్ మహిళా కమిషన్ ప్రధాన కార్యాలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేసి అనంతరం బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి మహిళా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమెతో పాటు మరో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, దానం నాగేందర్, తదితరులు హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన పనితీరును గుర్తించి, నమ్మకం ఉంచి మహిళా కమిషన్ ఛైర్మన్‌గా నియమించిన సీఎం రేవంత్‌రెడ్డి, కేబినెట్‌క మాధవి కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళ సంక్షేమం, సంరక్షణతో పాటు ఆడవాళ్లపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



# నేటి నుంచి ప్రారంభం కానున్న డీఎస్సీ 2024 పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి**

ఇది. జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు మొత్తం 13 రోజులపాటు ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 2,79,966 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. మొత్తం 11 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయి. రాష్ట్రంలో మొదటిసారి డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో జరగనున్నాయి. ఆయా తేదీల్లో ప్రతి రోజూ రెండు విడుతలుగా ఈ పరీక్షలు జరుగుతాయి. మొదటి విడుత ఉదయం 9 నుంచి 11:30 గంటల వరకు, రెండో విడుత మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4:30 వరకు ఉంటుంది. పీఈటీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ వారికి ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరుగుతాయి. దివ్యాంగ అభ్యర్థులకు (సదరం సర్టిఫికెట్ ఉన్న వారికి మాత్రమే) అదనపు సమయం కేటాయిస్తారు. ప్రతిరోజు 26 వేల మంది చొప్పున అభ్యర్థులకు పరీక్షలు జరుగుతాయి. కాగా ఇప్పటి వరకు 2.2 లక్షల మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు.

### అభ్యర్థులకు ముఖ్య సూచనలు

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు రెండు గంటల ముందే చేరుకోవాలి. నిర్ణీత సమయానికి గంటన్నర ముందు నుంచే కేంద్రాల్లోకి అనుమతిస్తారు. అలాగే పరీక్ష సమయానికంటే పది నిమిషాల ముందే గేట్లు మూసివేస్తారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమతోపాటు హాల్ టికెట్, ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు, బాల్ పాయింట్ పెన్ను తమ వెంట తెచ్చుకోవాలి. గడియారాలు, మెటల్ వస్తువులు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్ష కేంద్రాల్లో అనుమతించరు.

### డీఎస్సీ వాయిదా వేయాలంటూ హైకోర్టులో పిటిషన్

మరోవైపు డీఎస్సీ పరీక్షను వాయిదే వేయాలంటూ అభ్యర్థులు నిరసనలు చేస్తూనే ఉన్నారు. దీనిపై తాజాగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పరీక్షలు వాయిదా వేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్‌లో కోరారు. నేడు ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారించనున్నది. పరీక్షలకు ప్రిపేరయ్యేందుకు అభ్యర్థులకు తగిన సమయమివ్వలేదని, సిలబస్ అధికంగా ఉండటంతో వల్ల సరిగ్గా సన్నద్ధంకాలేకపోయామని, అందుకే పరీక్షలు వాయిదా వేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. జులై 18 నుంచే డీఎస్సీ పరీక్షలు ప్రారంభం కానుండగా సరిగ్గా అదేరోజు హైకోర్టు కేసును విచారించనుండటంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయబోమని డీఎస్సీ అభ్యర్థుల ప్రతిజ్ఞ

**మొదటి పేజీ తరువాయి**

సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయబోమని ప్రతిజ్ఞ చేశారు. తమ కుటుంబసభ్యులు, బంధువులు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుండా ప్రచారం చేస్తామని తెలిపారు. స్వయంగా తమ కుటుంబసభ్యులే కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో దిగినా ఓటు వేసేది లేదని తేల్చిచెప్పారు. తెలంగాణ డీఎస్సీ అభ్యర్థులమైన మేము డీఎస్సీ పరీక్ష వాయిదా వేయకుండా, చదువుకునేందుకు తగిన సమయం ఇవ్వకుండా, మా డిమాండ్లను నెరవేర్చకుండా, నిరుద్యోగులపట్ల మొండి వైఖరి అవలంభిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయబోమని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దని మా కుటుంబసభ్యులు, బంధువుల్లో కూడా ప్రచారం చేస్తామని ప్రమాణం చేస్తున్నాం' అని పేర్కొంటూ తెలంగాణ డీఎస్సీ అభ్యర్థులు ఒక ప్రకటన విడుదల చేశారు.

# కేసీఆర్ మాటలతో.. పూరి జగన్నాథ్ పాట

**మొదటి పేజీ తరువాయి**

మరో సాంగ్ ని రిలీజ్ చేశారు. రెండు రోజుల క్రితం విడుదల చేసిన మార్ ముంత చోడ్ చింత అనే పాటలో మాజీ సీఎం కేసీఆర్ గతంలో ఓ ప్రెస్ మీట్ లో మాట్లాడిన "ఏం జేద్దామంటవ్ మరి?" అనే హుక్ లైన్ వాడారు. దీనిపై కేసీఆర్ అభిమానుల నుంచి అభ్యంతరాలు వెలువెత్తుతున్నాయి. ఈ పాట కేసీఆర్ ని కించపరిచేలా ఉందని ఆయన అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, మాజీ సీఎం మాటలను మార్ ముంతా.. చోడ్ చింత అనే కల్లు కంపౌండ్ వద్ద చిత్రీకరించిన పాటలో వాడటం ఏంటని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. మద్యం బాటిళ్లతో ఆడే పాటలో కేసీఆర్ పదాలు ఉపయోగించడం వెనుక ఉన్న ఉద్దేశం ఏంటో పూరి చెప్పాలంటున్నారు. అంతేగాక ఈ పాటలో తెలంగాణ సంస్కృతిని తాడుగు కల్చర్ గా చూపించే ప్రయత్నం చేశారని, పాటలోని కేసీఆర్ మాటలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఓ కేసీఆర్ అభిమాని ట్వీట్ చేస్తూ పూరి జగన్నాథ్ పై భగ్గుమన్నది. ఎంత కండకావురం కాకపోతే కల్లు కంపౌండ్ పాటలో కేసీఆర్ మాటలు పెడతావా అని మండిపడింది. గతంలో కెమెరామెన్ గంగతో రాంబాబు సినిమా తీసి తెలంగాణ మీద విషం కక్కే ప్రయత్నం చేశి, ఇప్పుడు నీ సినిమాల కోసం మా నాయకుడ్ని వాడుకుంటున్నాడని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎక్స్ లో పోస్ట్ చేసింది. కాగా పూరి కనెక్ట్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ చిత్రం ఆగస్ట్ 15 న గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## కమలానికి మరాఠ శాపం...

బిజెపి పరిస్థితి మరింత దిగజారనుందా? ఆ పార్టీ బలం క్రమేపీ తగ్గిపోతుందా? 2029 ఎన్నికల్లో కమలం పార్టీ అధికారం కోల్పోవడం ఖాయమా? కాషాయ దళానికి మిత్రులు సైతం కరువు అవుతారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. మొన్నటి ఎన్నికల్లో చావు తప్పి కన్ను లొట్టబోయిన విధంగా అధికారంలోకి రాగలిగారు. నెలరోజుల తిరగకముందే అసెంబ్లీ ఉప ఎన్నికల రూపంలో బిజెపికి గట్టి షాక్ తగిలింది. దానికి మించి కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడం కూడా.. ఆ పార్టీని కలవరపెడుతోంది. మున్ముందు ఇలాంటి ఓటములు తప్పవని సంకేతాలు వస్తుండడంతో ఆందోళన నెలకొంది.ప్రాంతీయ పార్టీలను చీల్చి చెండాడడంలో బిజెపి చేసిన రాజకీయం అందరికీ తెలిసిన విషయమే. సుదీర్ఘకాలం నమ్మదగిన మిత్రుడిగా ఉన్న నవీన్ పట్నాయక్ ను దారుణంగా దెబ్బతీసింది బిజెపి. 2000 నుంచి 2024 వరకు బిజెపిని చాలా గౌరవించారు. బిజెపి నాయకత్వానికి ఎదురెళ్లిన దాఖలాలు కూడా లేవు. బిజెపి ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నా.. కష్టంలో ఉన్నప్పుడు మాత్రం అండగా నిలిచారు. కానీ అదే నవీన్అనారోగ్యానికి గురయ్యారని.. ఆయనకు పాలన చేతకాదని చెప్పుకొచ్చారు. శ్రీ జగన్నాథుడి రత్న భాండాగారం తెరవలేని అసమర్ధుడని ముద్రవేశారు. దేశంలోనే ఒక ఔన్నత్యమైన ముఖ్యమంత్రిని పదవి నుంచి దూరం చేశారు.భారతీయ జనతా పార్టీ చేసిన రాజకీయం పుణ్యమా అని మహారాష్ట్రలో రెండు శివసేన పార్టీలు, రెండు ఎన్సీపీలు పుట్టుకొచ్చాయి. ఆ రెండు పార్టీలను చీల్చి.. వాటి డూప్లికేట్స్ కు అసలైన హోదా కల్పించారు. అసలైన పార్టీలు అంత వేగంగా నిర్వీర్యం అవుతాయి అన్న విషయాన్ని గ్రహించలేకపోయారు. సాధారణంగా ప్రాంతీయ పార్టీలు ఒక వ్యక్తి, కుటుంబం మీద ఆధారపడి ఉంటాయి. వేరే వారికి ఆ పార్టీని కట్టబెట్టినంత మాత్రాన ప్రజలు మారిపోరు. ఇప్పుడు మహారాష్ట్రలో కనిపిస్తుంది అదే. బిజెపి పట్ల మొన్నటి వరకు సానుకూలత ఉన్నా.. తమ రాష్ట్రంలో రాజకీయంగా వ్యవహరించిన తీరుప్రజలు గ్రహించారు. వచ్చే నాలుగు నెలల్లో జరిగే ఎన్నికల్లో తమ శక్తి యుక్తులను చూపించనున్నారు. మహారాష్ట్రలో బిజెపి చేసిన రాజకీయం కారణంగా అక్కడ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఉద్దవ్ నేతృత్వంలోని అసలైన శివసేన, శరద్ పవర్ నేతృత్వంలోని అసలైన ఎన్సిపి మళ్లీ పట్టు నిరూపించుకున్నాయి.మహారాష్ట్రలో విపక్షాల ఐక్యతకు బిజెపి చర్యలే కారణం. వచ్చే ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా పోటీకి కాంగ్రెస్, శివసేన, ఎన్సిపి ఇప్పటికే చర్చలు ప్రారంభించాయి. షిండే ప్రభుత్వం పై ప్రజల్లో సానుకూలత లేదని పార్లమెంట్ ఎన్నికలు నిరూపించాయి. అందుకే కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు ప్రారంభించింది. సానుకూలంగా సర్వేలు సైతం వస్తున్నాయి. కేవలం బిజెపి కుటిల రాజకీయాల కారణంగా దారుణ దెబ్బ తగలడం ఖాయం. ఈ ఏడాది చివర్లో జరగనున్న మహారాష్ట్ర ఎన్నికలతో దేశంలో బిజెపి పతనం ప్రారంభం అవుతుందని విశ్లేషణలు సైతం ప్రారంభమయ్యాయి. అందుకే ఇప్పుడు మోదీజాగ్రత్తగా నడుచుకుంటున్నారు.మిత్రులతో సఖ్యతగా గడుపుతున్నారు. అయితే మూడోసారి అధికారంలోకి రావడంతో వ్యతిరేకత సాధారణమని.. దానిని అధిగమించగలమని బిజెపి చెబుతోంది.బిజెపికి ఇప్పుడున్న మిత్రులు కూడా ఎన్ని రోజులు ఉంటారో తెలియదు. ముఖ్యంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తరచు కూటమిలను మార్చుతుంటారు. ఆయనకు ప్రధానమంత్రి పదవి చేయాలని బలంగా ఉంది. అది వీలు కాకపోవడం వల్లే ఇండియా కూటమి నుంచి ఎన్డీఏలోకి వచ్చారు. బీహార్అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతే ఆయన తప్పకుండా బిజెపికి ఎదురు తిరుగుతారు. ఏపీ సీఎం చంద్రబాబు సైతం బిజెపిని నమ్మడం లేదు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగానే ఆయన ఎన్డీఏతో సఖ్యతగా ఉన్నారు. తనను నమ్మిన ప్రాంతీయ పార్టీలను బిజెపి ఏ స్థాయిలో మోసం చేసిందో అందరికీ తెలిసిన విషయమే. అందుకే ప్రస్తుతం మిత్రులు సైతం అంటీ ముట్టనట్టుగా మాత్రమే ఉన్నారు. మహారాష్ట్రలోప్రతికూల ఫలితాలు వచ్చిన మరుక్షణం నుంచి బిజెపి గ్రాఫ్ గణనీయంగా తగ్గుముఖం పట్టడం ఖాయం.కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటే.. గత పదేళ్లలో బిజెపి బాధిత పార్టీలన్నీ హస్తం గూటికి చేరడం ఖాయం. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీఅధికారానికి దగ్గరగా వస్తే.. బిజెపి పతనం ప్రారంభం కావడం ఖాయం. అయితే ఇప్పటివరకు ఉత్తరాధి రాష్ట్రాలనే బిజెపి నమ్ముకుంది.ఇప్పుడు అదే రాష్ట్రాల్లో బిజెపికి ప్రతికూల ఫలితాలు వస్తున్నాయి. చివరకు బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో సైతం ప్రతికూల ఫలితాలు రావడం ఆందోళన కలిగిస్తోంది.ప్రస్తుతం జాతీయ స్థాయిలో బీజేపీకి మిత్రులు చాలా తక్కువ.బిజెపికి నమ్ముకున్న చాలా పార్టీలు మూల్యం చెల్లించుకున్నాయి. మహారాష్ట్రలో శివసేన, ఒడిస్సాలో నవీన్ పట్నాయక్ ఇదే మాదిరిగా మూల్యం చెల్లించుకున్నారు. నమ్మదగిన మిత్రులుగా ఉన్నటువంటి పార్టీలనే విభజించింది బీజేపీ. ఏకంగా నాయకత్వాలపై తిరుగుబాటు చేయించింది. అందుకే బిజెపితో స్నేహం అంటేనే ఆలోచించుకోవాల్సిన పరిస్థితి రాజకీయ పార్టీలకు ఏర్పడింది. మొత్తంగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే దేశంలో బిజెపి గ్రాఫ్ పడిపోతున్నట్టు కనిపిస్తోంది. సరిగ్గా పదేళ్ల కిందట అంతులేని గ్రాఫ్ తో ప్రధానిగా ఎంపికయ్యారు మోడీ. కానీ దశాబ్ద కాలంలో పరిస్థితి తారు మారయ్యింది.

## రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

### మార్కెట్ యార్డ్ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



పెబ్బేరు, జూలై 17 (తీన్మార్ న్యూస్): రైతుల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి అన్నారు. బుదవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకారం వనపర్తి మార్కెట్ యార్డ్ లో నిర్వహించారు. వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నికైన శ్రీనివాస్ గౌడ్ ను బుదవారం పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ఆయన ప్రమాణ స్వీకారం అనంతరం మార్కెట్ యార్డులో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డులో రైతులకు కనీస సదుపాయాలు కల్పించాలని, దళారులను అరికట్టాలన్నారు. అదేవిధంగా రైతు పక్షపాతి శ్రీనివాస్ గౌడ్ రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని పని చేస్తారనే ఆశాభావాణ్ణి వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతి అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 2 లక్షల రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. కార్యక్రమంలో రంగాపురం సాయిరెడ్డి, యుగంధర్ రెడ్డి,యాపర్ల రామిరెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు, కౌన్సిలర్ బ్రహ్మం, బీరం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పర్వదినం



పెబ్బేరు, జూలై 17 (తీన్మార్ న్యూస్): హిందూసంప్రదాయం ప్రకారం ఆషాడశుద్ధ ఏకాదశి (తొలిఏకాదశి) పురస్కరించుకొని బుధవారం పెబ్బేరు మండలంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామునే తల స్నానమాచరించిన భక్తులు కుటుంబ సమేతంగా దైవదర్శనం చేసుకున్నారు. భక్తులరాకతో ఆలయాలన్నీ రద్దీగా మారగా వేదబ్రహ్మణులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీచేశారు. పెబ్బేరు మున్సిపాలిటీలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారిని అర్చకులు అందంగా ముస్తాబుచేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గోపూజ,జమ్మీ వృక్ష పూజ,భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హిందూ వాహిని సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతినిధులుగా అనుభవించే ప్రతి పదవులు ప్రజలు పెట్టిన బిక్ష

### ప్రతిరోజు 3గంటలు రైతు సమస్యలపై దృష్టి సారించాలి

### అన్నదాత అభ్యున్నతికి అందరం కలిసి పని చేద్దాం

### మార్కెట్ యార్డ్ ప్రమాణ అధ్యక్ష ఉపాధ్యక్షుల స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే



పెబ్బేరు, జూలై 17 (తీన్మార్ న్యూస్): అన్నదాతల శ్రేయస్సు, అభివృద్దే, ధ్యేయంగా ప్రతి ఒక్కరం పని చేద్దామని రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజు మూడు గంటల సమయాన్ని కేటాయించి వారి సమస్యలను పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి మార్కెట్ యార్డులో నూతనంగా నియమితులైన అధ్యక్ష ఉపాధ్యక్ష డైరెక్టర్ ల ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతు శ్రేయస్సునే పరమావధిగా భావించి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని గురువారం మధ్యాహ్నం నాటికి లక్ష రూపాయల వరకు రుణాలున్న ప్రతి రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొదటి వారంలో రూ.లక్ష యాభై రెండో వారం 2 లక్షల వరకు రుణమాఫీ అవుతుందని రైతులెవ్వరు అధైర్య పడకూడదని రుణం తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. రుణమాఫీ అమలు అవుతుందా అన్న కొందరు నాయకులకు రేపు మధ్యాహ్నం లోగా సమాధానం దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా ఆగస్టు 15వ తేదీ లోపే అందరూ రైతులకు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద కాలువలకు తూముల ఏర్పాటు చేసి మేమే నీళ్లు తీసుకువచ్చామన్న విధంగా ప్రచారం చేసిన గత పాలకులకు 70 ఏళ్ల చరిత్రలో రైతు శ్రేయస్సు కోసం కట్టిన నాగార్జునసాగర్ కోయిల్ సాగర్ శ్రీశైలం ప్రాజెక్టు సరళ సాగర్ జూరాల లాంటి ఎన్నో ప్రాజెక్టులు సమాధానం చెబుతాయని ఆయన అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి కట్టిన ఒకే ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిపోయిన సంగతి అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు.ప్రజా ప్రతినిధులుగా తాము అనుభవిస్తున్న పదవులన్నీ నియోజకవర్గ ప్రజలు పెట్టిన భిక్ష అని వారి శ్రేయస్సు కోసం పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొదట ఆయన మార్కెట్ యార్డ్ నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి డైరెక్టర్లు అందరిని శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా తొలి ఏకాదశి పర్వదినం





ఆత్మకూర్, జులై 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల గ్రామంలోని స్థానిక శ్రీశ్రీశ్రీ పాండురంగ స్వామి దేవస్థానం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని పంచామృత అభిషేకం విశేషాలంకరణ నైవేద్య అనంతరం మహా మంగళహారతి వంటి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి పూజా కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాండురంగ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ జోషి, గ్రామ పెద్దలు విష్ణువర్ధన్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, వడ్ల రుద్రయ్య,వెంకటేశ్వర్లు శెట్టి, కుమ్మరి కురుమూర్తి, శ్వేతా, పావని, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీసీ చైర్మన్ వడ్డెర్లకి ఇవ్వడం సంతోషకరం

### కేసీఆర్ ప్రభుత్వం వడ్డెరలను పట్టించుకోలేదు

### ఎంబిసి చైర్మన్ ను సన్మానించిన మండల వడ్డెర సంఘం



పెబ్బేరు, జూలై 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం వడ్డెరలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ గా జరుపటి జైపాల్ ని నియమించినందుకు వనపర్తి జిల్లా వడ్డెర సంఘం నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం డిఎస్ఎస్ భవన్ మాసబ్ ట్యాంక్ దగ్గర హైదరాబాదులో జయపాల్ ప్రమాణస్వీకారం సందర్భంగా వడ్డెర సంఘం జాతీయ కార్యదర్శి జరుపటి ఈశ్వర్ ఆధ్వర్యంలో జైపాల్ కి సన్మానం చేశారు.ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి జరుపటి ఈశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన వడ్డెర్ల తలరాతలు మారలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం వడ్డెరలను పట్టించుకోకపోగా, అభివృద్ధికి ఆమడ దూరం పెట్టింది. రేవంత్ సర్కార్ ఏర్పడిన తర్వాత వడ్డెరలను గుర్తించి వడ్డె ఓబన్న జయంతిని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడంతో పాటు ఇవ్వడం చాలా సంతోషమని ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పీట్ల కథాలు, జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె రవేష్, జిల్లా నాయకులు వడ్డె బలరాం, మల్లేష్, శివ, యాదయ్య,%ఎ%రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా సాయన్న జయంతి వేడుకలు



### మహనీయుని చిత్రపటానికి ఘన నివాళ్లు

ఆత్మకూర్, జులై 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పాలమూరు ముద్దుబిడ్డ తెలంగాణ రాబిన్ పుడ్ ముదిరాజ్ పండుగ సాయన్న జయంతి సందర్భంగా ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో భాగంగా రాబిన్ పుడ్ ముదిరాజ్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలవేసి మహనీయునికి ఘన నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్,పిట్టల నాగరాజు, వాకిటి రాజు,గోవర్ధన్, బుచ్చన్న, రవి, పరశురాం, లక్ష్మన్న, గద్వాల శ్రీను, మాజీ వార్డు మెంబర్ శ్రీను, దేవరపల్లి అంజి, మేస్త్రి వెంకటన్న, విష్ణు, విలేకర్ శ్రీను, వాకిటి పరశురాం, నాగరాజు, మొబైల్ బాలు, చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్స్ పై అవగాహన

### అనవసరమైన లింకులు ఓపెన్ చేయవద్దు

### ఆత్మకూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో



ఆత్మకూర్, జులై 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక మున్సిపల్ చౌరస్తాలో ఆత్మకూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ మోసాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్సై నరేందర్ మాట్లాడుతూ మీ వాట్సాప్ నెంబర్లకు వచ్చేటువంటి అనవసరమైన లింకులను ఓపెన్ చేయవద్దని ఒకవేళ ఓపెన్ చేసినట్లయితే మీ ఫోన్లో ఉన్న డాటా మొత్తం హ్యాక్ అవుతుందని తెలియజేశారు. ఎవరైనా ఫోన్ చేసి మిమ్మల్ని ఓటీపీ అడిగితే చెప్పవద్దని ఒకవేళ అలా అడిగినట్లయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు గంటలోపు సమాచారం ఇచ్చినట్లయితే మీ డబ్బులు రికవరీ రికవరీ చేయబడతాయి, కాబట్టి ఎవరైనా కాల్ చేస్తే మిమ్మల్ని బ్యాంక్ అకౌంట్ కానీ,ఏటీఎం పిన్ కానీ అడిగితే సమాధానం ఇవ్వకూడదు అని పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమంలో ఏఎస్ఐ రోశయ్య, కానిస్టేబుల్ బాలరాజు, కానిస్టేబుల్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనాభాకు అనుగుణంగా వసతులు

పనులకు ఎన్ని నిధులైన ఇస్తాం
నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన...
ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ: వేములవాడ పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు కల్పిస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. అమృత్ 2.0 లో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డులోని బాలానగర్లో రూ. 14 కోట్ల నిధులతో నీటి సరఫరా పథకానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ ఛైర్పర్సన్ మాధవి తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. వేములవాడ పట్టణంలో ప్రజలకు త్రాగు నీటి వసతి కల్పించేందుకు ఎన్ని నిధులైనా ఇవ్వడానికి సిద్ధమని ప్రకటించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. సాగు,త్రాగు నీరు,విద్య, వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా 2005 లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 1731 కోట్ల తో ప్రాజెక్టు కు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.

# మొహారం వేడుకల్లో పాల్గొన్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే





పెద్ద పీర్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

ఆత్మకూరు, జులై 17 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక పెద్ద పీర్ల మసీదు వద్ద వెలసిన పెద్ద పీర్లను మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం పెద్ద పీర్లకు దట్టీలు పూలు సమర్పించి ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. వీరి వెంట అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణ్ గౌడ్, ఆత్మకూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎం.రవికుమార్ యాదవ్, అమరచింత బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ లు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని ప్రశ్నిస్తే... ఇంతే సంగతులు

కరీంనగర్: కరీంనగర్ కలెక్టరేట్ ముందు సామాజిక కార్యకర్త రేకుర్తి చెందిన దుర్గం మనోహర్ వినూత్న ఆందోళనకు దిగాడు. రెవెన్యూ అధికారుల తీరును నిరసిస్తూ ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేశారు. ఆమ్యామ్యాలకు అలవాటు పడ్డ అధికారులు సొంత భూమిని రిజిస్ట్రేషన్ చేయకపోవడం పట్ల అధికారులు అన్నం తింటున్నారా?.. పెండ తింటున్నారా?.. డబ్బులే కావాలా?.. మందు తాగుతారా? అంటూ కలెక్టరేట్ ముందు బైఠాయించి విస్తరాకులో మందు, డబ్బులు, పెండ పెట్టి నిరసన తెలిపారు. అధికారుల అవినీతి అక్రమాలను సామాజిక కార్యకర్తగా ప్రశ్నించినందుకే రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఆరోపించారు. గత మూడేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతూ ఇచ్చిన వినతి పత్రాలు ఆయన చేస్తున్న పోరాటానికి సంబంధించిన ఆధారాలను ఫ్లెక్సీ రూపంలో ప్రదర్శించి నిరసన తెలిపారు.కొత్తపల్లి మండలం రేకుర్తికి చెందిన దుర్గం మనోహర్ తండ్రి మల్లయ్య పేరిట సర్వే నంబర్ 432లో రెండెకరాల 16 గుంటల భూమి ఉంది. గత 30 సంవత్సరాల కితం కొనుగోలు చేసి పట్టా చేసుకున్న భూమిలో 4 గుంటల 25 గజాల స్థలాన్ని బండ కిషోర్ రెడ్డికి విక్రయించి పట్టా చేశారు. మూడేళ్ల క్రితం తండ్రి మల్లయ్య మృతి చెందడంతో మిగతా భూమి తల్లి పేరిట విరాసత్ చేశారు. నలుగురు కొడుకులు ఉండడంతో మనోహర్ వాటాకు వచ్చే 21 గుంటల భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చాలన్ కట్టి ధరణి వెబ్ సైట్ లో స్లాట్ బుక్ చేసుకున్నాడు. రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ చేయకుండా మూడేళ్లుగా తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మార్వో పైనే ఫిర్యాదు చేశావని అధికారులను అవినీతిపరులుగా చిత్రీకరించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతోనే రిజిస్ట్రేషన్ చేయడం లేదంటూ ఇబ్బందుల గురిచేస్తున్నారని మనోహర్ ఆవేదనతో తెలిపారు.సామాజిక కార్యకర్త అయిన దుర్గ మనోహర్ సమాజంలో జరిగే అవినీతి అక్రమాలపై గత కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 వ డివిజన్ లోని సర్వే నెంబర్ 55, 137 లో గల ప్రభుత్వ భూమి, మద్దినాల ప్రభుత్వ భూములు కాపాడాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అనుమతి లేకుండా బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆందోళనకు దిగారు. కాలేజీ స్థలాలకు ఇంటి నంబర్లతో విద్యుత్ మీటర్లు మంజూరు చేసిన దానిపై లైన్మెన్ పై ట్రాన్స్ కో ఎస్ఈకి ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. తన దృష్టికి వచ్చిన ఏ ఒక్క అవినీతి అక్రమాలను సహించకుండా అధికారులకు ఫిర్యాదు చేసి వాటిని అడ్డుకునే ప్రయత్నం చేయడంతో మనోహర్ సొంత సమస్య జటిలంగా మారింది.రేకుర్తిలో ప్రభుత్వ భూములు కబ్జా, అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ మున్సిపల్ అధికారులపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో కక్షగట్టి తన సొంత భూమిని రిజిస్ట్రేషన్ కాకుండా అడ్డుకుంటున్నారని మనోహర్ ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం వారసత్వంగా రావాల్సిన భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని దానిలో స్లాట్ బుక్ చేసుకొని వెళితే తమపైనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తావా అంటూ తహశీల్దార్ భూమి రిజిస్ట్రేషన్ చేయడం లేదని తెలిపారు. ప్రస్తుతం ఉన్న తహసిల్దార్ ను అడిగితే ఆర్డీఓ దగ్గర ఫైల్ పెండింగ్ లో ఉందంటూ తిప్పుకుంటున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ కు, సీసీఎల్ఏ లో ప్రజాదర్బార్ లో ఫిర్యాదు చేస్తే ప్రస్తుత జిల్లా కలెక్టర్ ఆర్డీవోను విచారించి తగు చర్యల చేపట్టాలని ఆదేశించారని ఆర్డీవో మాత్రం గతంలో ఉన్న ఎమ్మార్వోకు వత్తాసు పలుకుతూ తమ శిష్యుడు పైనే ఫిర్యాదు చేస్తావా అంటూ తన ఫైల్ ను పెండింగ్ లో పెట్టి రిజిస్ట్రేషన్ కాకుండా అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోవడంతో అధికారులు అన్నం తింటున్నారా... పెండ తింటున్నారా.. డబ్బులే కావాలా.. మందు తాగుతారా.. అంటూ నిరసన తెలుపుతున్నానని మనోహర్ ఆవేదనతో తెలిపారు. నిజాయితీగా అక్రమాలపై పోరాడితే ఇబ్బందులకు గురి చేస్తారా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తన గోడును పట్టించుకోని తన భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అధికారులు మాత్రం ఈ విషయంపై మాట్లాడేందుకు నిరాకరించారు.

# ప్రజా పాలన పేరుతో ఎమ్మెల్యే దౌర్జన్య పాలన సాగిస్తున్నారు

గోదావరిఖని: రామగుండంలో ప్రజాపాలన పేరుతో ఎమ్మెల్యే దౌర్జన్య పాలన సాగిస్తున్నారని బిఆర్ఎస్.నాయకులు, కార్మికనేత కౌశిక హరి, భాదితుల నాయకుడు తోట వేణు.ధ్వజమెత్తారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో సోమవారం రోడ్డు వెడల్పులో క్వాటర్లను కోల్పోతున్న బాధితులతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే చేపడుతున్న రోడ్డు వెడల్పు, అభివృద్ధిపై ప్లానింగ్ మ్యాప్ ఉందా.. అసలు ఎప్పుడైనా అభివృద్ధిపై సమావేశం కానీ, చర్చకాని జరిగిందా అని ప్రశ్నించారు. రోడ్డు వెడల్పు పేరుతో కార్మికుల క్వాటర్లను కూల్చిన తర్వాత అభివృద్ధి పనులకు ఎంత నిధులు మంజూరయ్యాయి. అభివృద్ధికి కార్పొరేషన్ నిధులు వెచ్చిస్తుందా..సింగరేనా.. ప్రభుత్వమా సమాచారం ప్రజలకు, ఇక్కడి నాయకులకు తెలియాల్సి ఉందన్నారు. అభివృద్ధి చేద్దామన్న ఆలోచన ఉన్నప్పుడు అందుకు సంబంధించిన భాదితులతో మాట్లాడి వారిని ఒప్పించాల్సిన భాధ్యత కూడా ఇక్కడి ఎమ్మెల్యే పై ఉందని, వారు కూడా తమ నియోజకవర్గ ప్రజలే అని మరిచార అంటూ ప్రశ్నించారు. సింగరేణి యాజమాన్యం కూడా క్వాటర్ల కార్మికులకు సరైన క్వాటర్లను కేటాయించకుండా అర్ధాంతరంగా ఖాళీ చేయమంటూ ఇబ్బందులు పెట్టడం సరైంది కాదని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం 82 క్వాటర్ల భాదితులు వారికి నచ్చిన క్వార్టర్ అలాట్ చేసి వారు అందులోకి షిఫ్ట్ అయ్యేవరకు కరెంట్ కట్, వాటర్ కట్ చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఒక ప్లానింగ్, సమావేశం, చర్చ లేకుండా జరుగుతున్న కూల్చివేత కార్యక్రమానికి సింగరేణి యాజమాన్యం వత్తాసుపలుకడం సరైన విధానం కాదని అన్నారు. అభివృద్ధి చేయాలని అనుకుంటే ఎమ్మెల్యేగా ముందుగా బాధితులను ఒప్పించి, ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ఏకపక్ష నిర్ణయాలతో ప్రజల తిరస్కరణకు గురికావద్దని హితవుపలికారు. ఎమ్మెల్యే అనాలోచిత విధానాల కారణంగానే గత కొన్ని నెలలుగా పారిశ్రామిక ప్రాంతంలో అలజడి మొదలైందని అన్నారు. విలేకరుల సమావేశంలో బాధితులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించిన అంగన్వాడీలు

## కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్...

అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ (ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం) ముట్టడి... ఈ సంధర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్ర కమిటీ భాగంగా ఇబ్రహీంపట్నంలో ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిరవధికత సమ్మె చేశామని ఆ సమ్మెలో భాగంగా అంగన్వాడి జేఏసీతో ఆనాటి ఆర్థిక మంత్రి హరీష్ రావు , మంత్రి సత్యవతి రాథోడ్ తో చర్చలు జరిపామని రిటర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష ఆసరా పింఛన్లు చెల్లిస్తామని 60 సంవత్సరాలు లోపు రిటైర్డ్ అయిన అంగన్వాడి టీచర్స్ హెల్పార్లకు విఆర్ఎస్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చారని అంగన్వాడీ టీచర్ రాజ్యాలక్ష్మి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండవ పిఆర్సి లో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన ఐదు శాతం ఐఆర్ ను అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు వర్తింప చేస్తామని మినీ అంగన్వాడి సెంటర్లను మెన్ సెంటర్లు గా అప్డేట్ చేస్తామని జీవో ఇస్తామని సమ్మె కాలంలో వేతన చెల్లిస్తామని పైన సమస్యల పైన హామీ ఇచ్చారు... ఈ ప్రభుత్వం కూడా అంగన్ వాడి ల సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క హామీలను కూడా ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదని అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ముఖ్యంగా జీవో నెంబర్నుఎబ నెంబరు10 రద్దు చేయాలి, రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు ఇస్తూ జి ఓ జారీ చేయాలని,లక్ష పెంచి పెన్షన్ విఆర్ఎస్ కల్పిస్తూ కొత్త జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ..అంగన్వాడి ఉద్యోగులకు పర్మనెంట్ చేయాలి కనీస వేతనం 18,000 ఇవ్వాలి పిఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని 24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు..వేతనాలు ప్రతినెల 5వ తేదీ లోపు అంగన్వాడి టీచర్లకు హెల్పాలకు చెల్లించాలని రెండోవ పిఆర్సి ప్రకారం ఐదు శాతం వర్తింపచేస్తూ జీవో జారీ చేయాలని అన్నారు. వాలంటరీ రిటైర్మెంట్ కేమును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# గీత కార్మికులకు సీఎం సహాయం అభినందనీయం

**- చేతివృత్తిదారుల అవసరాలకు అనుగుణంగా ఆరోగ్యశ్రీలో మార్పులు తేవాలి**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్**

హైదరాబాద్ జూలై 17: వృత్తి రీత్యా ప్రమాదాలకు లోనైన గీత కార్మికుల సహాయార్థం ప్రభుత్వం ఎనిమిది కోట్ల రూపాయల ఎక్స్గ్రేషియాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామని అందుకు సహకరించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను అభినందిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..తరచూ ప్రమాదాలకు లోనవుతున్న వడ్రంగి,మత్స్య కార్మికులు,వడ్డెర,స్వర్ణకారులకు సైతం నేత గీత కార్మికుల వలే ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించాలన్నారు.. ఆరోగ్యశ్రీ పథకాన్ని కులవృత్తిదారులకు ఉపకరించేలా కావలసిన సర్దుబాట్లతో పాలసీలో మార్పులు తేవాలన్నారు.. కులవృత్తిదారులు తరుచూ కీళ్ల,ఎముకల,కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఇట్టి సర్జరీలు ఎంత ఖర్చయినా ప్రభుత్వమే భరించేలా ఆరోగ్యశ్రీ లో నూతన విధాన రూపకల్పన చేయాలన్నారు..నాయీ బ్రాహ్మణులకు, రజకులకు ప్రభుత్వం బకాయీపడ్డ 100 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు..బీసీ ఫెడరేషన్ , కార్పొరేషన్లకు పాలక మండళ్లను నియమించి బీసీల నాయకత్వ బలోపేతానికి తోడ్పడాలని ముఖ్యమంత్రిని కోరారు.. గత ప్రభుత్వ హయాంలో వృత్తి సంబంధిత రుణాలకు దరఖాస్తు చేసుకొని దగాపడ్డ 5 లక్షల 45 వేల మంది బీసీ కులవృత్తి దారులకు రుణాలను మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.. చేనేతను టిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం తమ పబ్లిసిటీకే వాడుకుందనీ గత పదేళ్లలో మృతిచెందిన 360 మంది చేనేత, మరనేత కార్మికులకు 5 లక్షల ఎక్స్గ్రేషియాతోబాటు ఇందిరమ్మ ఇళ్లను అందజేసి బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి అండగా నిలవాలని దాసు సురేశ్ కోరారు.

# రెండున్నర సం" నిండిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలి

## సిడిపిఓ వీరలక్ష్మి

జగిత్యాల: రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని సిడిపిఓ వీరలక్ష్మి తెలిపారు..జగిత్యాల ఐసిడిఎస్ ఆధ్వర్యంలో "అమ్మ మాట-అంగన్వాడి బాట" పేరుతో అవగాహన ర్యాలీని నిర్వహించారు.

జగిత్యాల మున్సిపల్ పరిధిలోని విద్యానగర్ అంగన్వాడి కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిడిపిఓ వీరలక్ష్మి పాల్గొని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు కొత్త సిలబస్ ప్రకారం ప్రీ స్కూల్ విద్యను అందించడం జరుగుతుందన్నారు. పిల్లలకు పోషకాహారాన్ని అందించడమే కాకుండా వారి ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎప్పటికప్పుడు పిల్లల ఎత్తు,బరువులను కొలుస్తూ వారి పోషణ స్థాయిని అంచనా వేసి తల్లిదండ్రులకు తగిన సూచనలు, సలహాలు అందించడం జరుగుతుందన్నారు. లోప పోషణ కలిగిన చిన్నారులకు అదనపు ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. తల్లులు, మహిళా సంఘాల సభ్యులు పిల్లలను తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో తప్పనిసరిగా నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవితా రాణి, అంగన్వాడి టీచర్లు అరుణ, రజిని, యతీశ్వరి, జయమాల, అంజలి, కళావతి, మాధవి, నీలవేణి, భాగ్యలక్ష్మి, సీమ, లక్ష్మి, శివ ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టండి

**ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం అన్న సందేశాన్ని క్షేత్రస్థాయికి తీసుకువెళ్లండి**

**అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కింది స్థాయికి తీసుకెళ్లండి**

**ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా కలెక్టర్లు ఉండాలి**

**కలెక్టర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు**

కలెక్టర్లు విస్తృతంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి, సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు అన్నారు. రాష్ట్ర సచివాలయంలో ప్రారంభమైన కలెక్టర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు సూచనలు చేశారు. కొత్త ప్రభుత్వం అమలు చేస్తున్న ఐదు సంక్షేమ పథకాలు కొన్ని జిల్లాల్లో కింది స్థాయి వరకు వెళ్లడం లేదని రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా మేము జిల్లాలకు వెళ్లినప్పుడు అర్థమవుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని పది లక్షలకు పెంచడం, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని, అర్హులందరికీ అవి అందేలా చూడాలని ఆదేశించారు. ఇది ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వం కొనసాగుతుంది అన్న సందేశాన్ని స్పష్టంగా ప్రజాక్షేత్రంలోకి తీసుకువెళ్లాలని సూచించారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తే పలు సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య కలెక్టర్లు వారధి లాంటివారని వివరించారు.

# అమెరికా ఎన్నికల్లో తెలుగు అడుగులు

వాషింగ్టన్, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అంచనాలన్నీ నిజమైతే ఓ తెలుగింటి అమ్మాయి.. ఆ దేశ రెండో మహిళగా నిలుస్తారు. రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఎంపికైన జె.డి.వాన్స్ భార్య, ఉషా చిలుకూరి వాన్స్ తెలుగు మూలాలున్న మహిళ. రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, వాన్స్ పేరు ప్రకటించగానే.. ఆయన భార్య ఉష గురించి కూడా ఎక్కువగా చర్చిస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఇప్పుడు కొత్తగా వినిపిస్తున్న పేరు ఉషా చిలుకూరి వాన్స్. పేరు చూస్తే తెలుగు మూలాలున్నమహిళగా అర్థమవుతోంది. అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ తరపున పోటీ చేస్తున్న డోనాల్డ్ ట్రంప్ తన డిప్యూటీగా 39 ఏళ్ల జేడీ వాన్స్ పేరును సోమవారం అనౌన్స్ చేశారు. రిపబ్లికన్ పార్టీ తరుపున డోనాల్డ్ ట్రంప్ అధికారిక అభ్యర్థిగా పోటీ పడుతున్నారు. మిల్వాకీలో జరిగిన పార్టీ కన్వెన్షన్‌లో ఆయన వాన్స్ పేరును స్వయంగా అనౌన్స్ చేశారు. తనపై హత్యాయత్నం తర్వాత ట్రంప్ పాల్గొన్న మొదటి కార్యక్రమం ఇదే. వాన్స్ పేరును అనౌన్స్ చేసినప్పుడు ఉషా అక్కడే ఉన్నారు. డోనాల్డ్ ట్రంప్ జె.డి.వాన్స్ పేరు ప్రకటించిన తర్వాత ఆడిటోరియం అంతా మార్మోగిపోయింది. ఓహియోకు ప్రాతినిధ్యం వహిస్తున్న వాన్స్ పెద్దగా రాజకీయ అనుభవం ఉన్నవారు కాదు. తొలిసారి ఆయన సెనేటర్ అయ్యారు. పైగా ట్రంప్ ఆంతరంగిక బృందంలోని వాడు కూడా కాదు. కానీ వయసులో పెద్ద అయిన ట్రంప్ తన టీమ్‌కు యంగ్ లుక్ ఇవ్వడం కోసం 39 ఏళ్ల వాన్‌ను ఎంపిక చేశారు. అయితే వాన్ పేరు బయటకు వచ్చాక ఆయనతో పాటే ఆయన భార్య ఉషా చిలుకూరి వాన్స్ పేరు కూడా ఎక్కువ చర్చలోకి వచ్చింది. ప్రఖ్యాత పత్రికతో పాటు అన్ని చానెల్స్ వంటివన్నీ ఆమె గురించి చర్చించడం మొదలుపెట్టాయి. జెడి వాన్ రాజకీయ గమనానికి ఆమే ముఖ్య కారణం. అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి ఇప్పుడు తెలుగింటి అల్లుడు. రిపబ్లికన్ పార్టీకి ఉన్న గెలుపు అవకాశాల దృష్ట్యా ఆయనే ఉపాధ్యక్షుడు అయ్యే అవకాశం ఉంది. అలా అయితే సెకండ్ లేడీగా నిలుస్తారు. ఇప్పుడు అమెరికాలోనే కాదు.. మన ఆంధ్రా, తెలంగాణలో కూడా ఇదే ఎక్కువగా నడుస్తోంది. అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి ప్రకటన తర్వాత ఆమె గురించి తెలుసుకునేందుకు గూగుల్‌ను, తెగ వెతికేస్తున్నారు. ఉషా చిలుకూరి తెలుగు మూలాలున్న అమెరికన్. ఆమె తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ నుంచి కాలిఫోర్నియా వెళ్లి వెళ్లి స్థిరపడ్డారు. ఆ రాష్ట్రంలోని శాన్‌డియాగోలోనే ఉష పుట్టి పెరిగారు. ప్రఖ్యాత యేలా యూనివర్శిటీ 2010-13 వరకూ చదివి న్యాయ శాస్త్ర పట్టా పుచ్చుకున్నారు. అక్కడే ఆమెకు జెడి వాన్స్ పరిచయం.

**2014లో వారిద్దరి వివాహం జరిగింది.**

2015లో ఉష... లా ఫర్మ్‌లో అసోసియేట్‌గా ఉద్యోగం ప్రారంభించారు. ఆ తర్వాత 2018లో కేంబ్రిడ్జ్ నుంచిఎంఫిల్ చేసిన ఆమె సుప్రీంకోర్టులో లా క్లర్క్‌గా పనిచేశారు. అత్యున్నత న్యాయస్థానంలో ఇది ముఖ్యమైన పొజిషన్. ఉన్నత విద్య, టెక్నాలజీ, స్థానిక ప్రభుత్వాలకు సంబంధించిన వ్యాజ్యాల్లో ఆమెకి మంచి పేరు ఉంది. సుప్రీంకోర్టులో పనిచేసిన తర్వాత మళ్లీ బయటకు వచ్చి పాత కంపెనీలోనే ఉద్యోగం చేస్తూ వచ్చిన ఆమె... తన భర్త పేరు అనౌన్స్ చేసిన తర్వాత రాజీనామా చేశారు. భర్తతో వైవాహిక బంధం పంచుకోవడం మాత్రమే కాదు.. ఆయన్ను రాజకీయాల వైపు నడిపించడంలోనూ ఉషదే ముఖ్య పాత్ర. యేల్స్‌లో ఉన్నప్పటి నుంచే అనేక సామాజిక అంశాలపై వీళ్లిద్దరూ పరిశోధనలు చేసేవారు. అతన్ని రాజకీయాల వైపు ఓ విధంగా ఆమెనే ప్రోత్సహించారు. ఈ విషయాన్ని జెడీ వాన్స్ పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. తనని ఎప్పుడూ అంటూ అందరికీ పరిచయం చేస్తుంటారు. అంటే తనని నడిపించిన స్ఫూర్తి ఆమె అని ఆయన పలు సందర్భాల్లో చెప్పారు. తన జీవిత అనుభవాలతో ఆయన అనే బుక్ కూడా రాశారు. ఇది ఆ తర్వాత మూవీగా కూడా వచ్చింది. 2016లో వాన్స్ మొదటి సారి సెనేటర్‌గా పోటీ చేసినప్పుడు ఆమె తన భర్త వెంట పొలిటికల్ ర్యాలీల్లో తిరిగారు. అతని రాజకీయ నిర్ణయాలన్నింటికీ మద్దతుగా నిలిచారు. ఉష హిందూ, వాన్స్ కాథలిక్ క్రిష్టియన్. వీరిద్దరి వివాహం హిందూ సాంప్రదాయ పద్ధతిలో జరిగిందని సమాచారం. ఉష కుటుంబం గురించి ఇంకా పూర్తి వివరాలు తెలియడం లేదు. ఆమె తెలుగు మూలాలున్న వ్యక్తి అని తెలుస్తున్నా పూర్తి వివరాలు ఎక్కడ అని తెలుసుకునేందుకు ఏబీపీ దేశం ప్రయత్నించింది. అమెరికాలోని ఎన్ఆర్ఐలు కూడా ఇప్పుడే ఆమె గురించి సమాచారం సేకరిస్తున్నారు. "యు.ఎస్‌లో రెండు పూల్స్ ఉంటాయి. కొత్తగా అక్కడికి వెళ్లిన యువకులు.. 30-40 ఏళ్ల క్రితం అక్కడకి వెళ్లిన ముందు తరాల వారు.కానీ ఉష కుటుంబం చాలా కాలం క్రితమే కాలిఫోర్నియా వెళ్లిపోయింది. ఆమె సుప్రీంకోర్టులో బెంచ్ క్లర్క్‌గా చేశారు అంటేనే ఆమె స్థాయి ఏంటో అర్థం అవుతోంది. లీగల్ డిపార్ట్‌మెంట్‌లో దేశం మొత్తం మీద ఉన్న 5-6 పెద్ద పొజిషన్లలో అదొక్కటి. కాబట్టి ఆమె లీగ్ పూర్తిగా వేరు.మన తెలుగు వాళ్లు ఇప్పుడే తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

# ఆగస్టు నుంచి వందే భారత్ స్లీపర్లు

చెన్నై, ప్రస్తుతం దేశమంతా వందేభారత్ సర్వీసులకు విపరీతమైన ఆదరణ లభిస్తోంది. దీంతో ఇండియన్ రైల్వేస్.. వచ్చే నెల నుంచి వందేభారత్ స్లీపర్ రైళ్లను పట్టాలెక్కించేందుకు కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో సికింద్రాబాద్ నుంచి తొలి వందేభారత్ స్లీపర్ రైలు పరుగులుపెట్టే అవకాశం ఉందట. ఈ రైలు సికింద్రాబాద్ టూ ముంబై నగరాల మధ్య నడుస్తుందని తెలుస్తోంది. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జీఎంకి సూచించారు. ఈ మేరకు ఆయన రైల్వే బోర్డుకు ప్రతిపాదన పంపించారని తెలిసింది. అటు సికింద్రాబాద్-పూణే మధ్య నడిచే శతాబ్ది ఎక్స్‌ప్రెస్ స్థానంలో వందేభారత్ సిట్టింగ్ రైలు రానున్నట్టు తెలుస్తోంది. మరోవైపు ప్రస్తుతం కాచిగూడ-బెంగళూరు మధ్య నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు విపరీతంగా డిమాండ్ పెరిగింది. దీంతో ఆ రైలుకు 8 బదులుగా 16 కోచ్‌లకు పెంచాలన్న డిమాండ్‌ను దక్షిణ మధ్య రైల్వే పరిశీలిస్తోంది. అటు తిరుపతి-నిజామాబాద్ మధ్య నడుస్తోన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్..

# ప్రాజెక్టులకు చేరుతున్న వరద

- జిల్లాల్లో మోస్తరు వర్షం హుస్సేన్‌సాగర్ రెండు గేట్లు ఎత్తివేత
- జూరాలకు నీటి ప్రవాహం
- హైదరాబాద్‌లో పొద్దంతా జల్లులు
- రోడ్లపై నిలిచిన నీరు
- జీహెచ్ఎంసీ అధికారుల అప్రమత్తత



సిటీబ్యూరో: ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు, రాష్ట్రంలో ఓ మోస్తరు వర్షాలు పడుతుండటంతో ప్రాజెక్టుల్లోకి వరద ప్రవాహం మొదలైంది. గ్రేటర్ హైదరాబాద్‌లో సోమవారం పొద్దంతా ఆకాశం ముసుగేసింది. తెరపలు తెరపలుగా జల్లులు పడుతూనే ఉన్నాయి. హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దాంతో అధికారుల రెండు గేట్లు ఎత్తి దిగువకు నీరు వదిలారు. హైదరాబాద్ జంట నగరాలతో పాటు సంగారెడ్డి, భూపాపల్లి, మంచిర్యాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. వర్షాలతో అక్కడక్కడా భారీ చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడి.. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వరప్రదాయిని జూరాల ప్రాజెక్టులోకి ఎగువ నుంచి నీటి ప్రవాహం మొదలైంది.

గ్రేటర్‌లో చిన్నపాటి వర్షం కురిస్తే చాలు రోడ్లపై వరదనీరు భారీగా నిలిచిపోతోంది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు కురిసిన వర్షానికి పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. చింతల్, సుచిత్ర, బాలానగర్, ఐడీపీఎల్, జీడిమెట్ల, సికింద్రాబాద్, బేగంపేట్, బోయిన్‌పల్లి,ప్యారడైజ్, చిలకలగూడ, ప్యాట్నీ, మారేడుపల్లి, అడ్డగుట్ట తదితర ప్రాంతాల్లో రోడ్లపై పెద్దఎత్తున వర్షపు నీరు చేరింది. దాంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఇదిలావుండగా వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ అమ్రపాలి అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, అత్యవసర అయితేనే ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలని సూచించారు. నగరంలో 140 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద నీరు నిలువకుండా ఎప్పటికప్పుడూ తొలగించేందుకు స్టాటిక్ బృందాలు, మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలతోపాటు సీఆర్ఎంపీ, ఈవీడీఎం బృందాలను రంగంలోకి దించారు.

**హుస్సేన్ సాగర్ రెండు గేట్లు ఎత్తివేత**

గ్రేటర్‌లో కురుస్తున్న వర్షాలతో హుస్సేన్‌సాగర్ నిండు కుండలా మారింది. హుస్సేన్‌సాగర్ ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో జీహెచ్ఎంసీ అధికారులు రెండు గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. ట్యాంక్‌బండ్ పూర్తిస్థాయి సామర్థ్యం 514.75 అడుగులుకాగా, ప్రస్తుతం 513.43 అడుగుల మేర నీరు ఉంది.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఓ మోస్తారు వర్షం పడింది. వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలోని కురిసన వర్షానికి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండలంలోని ప్రభుదాస్ వాటిక ఆశ్రమంలో భారీ వృక్షాలు విరిగిపడి విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. దాంతో పలు గ్రామాలకు ఆదివారం అర్ధరాత్రి 12గంటల నుంచి సోమవారం సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్‌శాఖ డీఈ సంజీవ్ ఆధ్వర్యంలో సిబ్బంది ఎంతో శ్రమించి చెట్ల కొమ్మలు తొలగించి, రెండు స్తంభాలు వేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు. విద్యుత్ లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు నిలిచిపోయాయి.

# ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి

**భవిష్యత్ తరాన్ని కాపాడుకునేందుకు తప్పనిసరి**

**మొక్కలు నాటడం జీవితంలో ఒక భాగం కావాలి**

**పర్యావరణాన్ని పరిరక్షించేందుకు దోహదపడతాయి**

**ఇంటికి ఆరు చొప్పున మొక్కలు నాటాలి**

**వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలి**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్: శాతవాహన యూనివర్సిటీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటారు. భవిష్యత్తు తరాన్ని కాపాడుకునేందుకు సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పిలుపునిచ్చారు. సోమవారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన 75 వనమహోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వన మహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నదని తెలిపారు. ఒకప్పుడు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సంజయ్ గాంధీ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. భవిష్యత్తు తరాన్ని కాపాడు కునేందుకు, పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు తప్పనిసరిగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి ఇంట్లో ఆరు మొక్కలు విధిగా నాటాలని, వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లో అవసరమైన పూలు, పండ్ల మొక్కలను అధికారులు అందిస్తారని తెలిపారు. ప్రజల సహకారంతోనే మొక్కల సంరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. యూనివర్సిటీ నిర్మాణం సందర్భంగా ఇన్ని మొక్కలు కనిపించలేదని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ హయంలో యూనివర్సిటీ శంకుస్థాపన జరిగిందని తెలిపారు. అప్పుడు తాను మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఉన్నానని పేర్కొన్నారు. 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ కేటాయించడం జరిగిందని తెలిపారు. అప్పుడు కేసిరెడ్డితో పాటు అధికారులను తీసుకొచ్చి స్థల సేకరణతో పాటు యూనివర్సిటీ నిర్మాణానికి కృషి చేశామని పేర్కొన్నారు. యూనివర్సిటీలో ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు నాటేందుకు అధికారులు, విద్యార్థులు, సిబ్బంది కృషి చేయాలని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 43 లక్షల మొక్కల పెంపకానికి ప్రభుత్వం లక్ష్యం విధించిందని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడం ప్రభుత్వ కార్యక్రమమే కాకుండా ప్రజలు తమ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మొక్కకు అధికారులు జియో టాకింగ్ చేయాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే మొక్కలే నాటాలని, ఈ అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఆక్సిజన్, నీడ, పండ్లు పూలు అందించే మొక్కలు నాటాలని సూచించారు. తల్లి పేరు మీద, కుటుంబ సభ్యుల పేరు మీద, ఇష్టం వచ్చినవారు పేర్ల మీద మొక్కలు నాటవచ్చని పేర్కొన్నారు. మొక్కలను సంరక్షించే బాధ్యతను అందరు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ వరప్రసాద్, ఆర్డీఓ కే మహేశ్వర్, డీఆర్డిఓ శ్రీధర్, డిఎఫ్ఓ బాలమణి, తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో ప్రభు, ర్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**ఎస్పీ అఖిల్ మహజన్**

రాజన్న సిరిసిల్ల: దేవాలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దోంగల ముఠాను పోలీసులు అరెస్టు చేసారు. తులాల బంగారు ఆభరణాలు 2 తులాల వెండి ఆభరణాలు, ఒక ద్విచక్ర వాహనం ఇనుప రాడ్, రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. వరాత్రి సంపత్ అంకుసాపూర్ మండలం హుస్నాబాద్. ప్రస్తుతం ఫాసుల్ నగర్ వేములవాడ, అల్లిపు పరుశురాం అగ్రహారం వేములవాడ టౌన్, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. వేములవాడ రూరల్ మండలం ఫాసుల్ నగర్ లో ఉంటున్న హుస్నాబాద్ కి చెందిన శివరాత్రి సంపత్ అనే వ్యక్తి బావుల పూడిక మరియు మట్టి పని చేసుకుని జీవిస్తాడు. ఎలాగైనా దొంగతనాలు చేసి డబ్బు సంపాదించుకోవాలని నిర్ణయించుకుని 2024 సంవత్సరం మే నెలలో ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో గల పెద్దమ్మ గుడి యొక్క తలుపులు పగలగొట్టి అమ్మవారి యొక్క బంగారు పుస్తెలు మరియు తులాల వెండి మట్టెలు దొంగలిస్తాడు. మరుసటి రోజు ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామ శివారులో గల గొర్ల షెడ్డు నుండి రెండు గొర్లను దొంగలిస్తాడు. సంపత్ తో గతంలో పని చేసిన అగ్రహారంకు చెందిన అల్లిపు పరుశురాం సిరిసిల్ల లో పరిచయం కాగా సంపత్ పరుశురాంతో దొంగతనాలు చేసి డబ్బు సంపాదించుదామని చెప్పగా అందుకు పరశురాం ఒప్పుకోగా ఇద్దరు కలిసి దేవాలయాల్లో దొంగతనం చేద్దామని నిర్ణయించుకొని చందుర్తి డ్యామ్ వద్ద గల దుర్గమ్మ ఆలయం, హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలో బైక్, కొడిమ్యాల మండలం తిప్పయ్యపల్లి గ్రామంలో పెద్దమ్మ ఆలయం, బోయిన్పల్లి మండలం జగ్గారావుపల్లిలో గల పెద్దమ్మ ఆలయం, వేములవాడ రూరల్ మండలం వట్టెంలా గ్రామంలోని పెద్దమ్మ ఆలయం, టెక్స్టైల్ పార్కులోని పెద్దమ్మ ఆలయం, ఇల్లంతకుంట వంతడుపుల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం, బోయిన్పల్లి మండలం మల్లాపూర్ వద్ద సీతారామ ఆంజనేయ స్వామి ఆలయం, వేములవాడ చెక్కపల్లిలోని పెద్దమ్మ ఆలయం, కరీంనగర్ రోడ్ లో గల ఓద్యారం గుట్టపై గల రామాలయం, అల్లునూర్ లోని ఎల్లమ్మ ఆలయం, వట్టెంలా గ్రామంలో గల ఎల్లమ్మ ఆలయం, నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడగా సిరిసిల్ల డీఎస్పీ అధ్యక్షుడు రూరల్ సిఐ మోగిలి, ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బంది తో స్పెషల్ టీమ్ ఏర్పటు చేసి దర్యాప్తు చేపట్టగా సోమవారం రోజున ఉదయం పొత్తూరు బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకొని దొంగథానాలకి ఉపయోగించిన ఇనుప రాడ్, బైక్, మొబైల్ ఫోన్స్, 8 తులాల బంగారు ఆభరణాలు, 2 తులాల వెండి ఆభరణాలు సాధీనపరుచుకొని ఇద్దరు నిందుతులను రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నిందుతులపై రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 కేసులు, జగిత్యాల జిల్లాలో 2 కేసులు, కరీంనగర్ లో 2 కేసులు, సిద్దిపేట జిల్లాలో 1 కేసులు నమోదు. వివిధ జిల్లాలో దేవాలయాల్లో వరుస దొంగతలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సిఐ మోగిలి, ఎస్ఐ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్స్ మధు ,చంద్రశేఖర్ లను ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ మోగిలి, ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అబార్షన్లకు కేరాఫ్ అడ్రస్ గా సూర్యపేట

నల్గోండ, తెలంగాణలో సూర్యపేట జిల్లా భ్రూణ హత్యలకు అడ్డాగా మారింది. చివ్వెంల మండలం ఎంజీ నగర్ తండాకు చెందిన ఏడు నెలల గర్భిణి సుహాసిని(26) ఇటీవల మృతిచెందింది. దీంతో ఆ జిల్లాలో లింగ నిర్ధారణ, గర్భ విచ్ఛిత్తి ఎంతలా సాగుతుందో తెలియజేసింది. జిల్లాలో కొంత మంది వైద్యరంగంలో మాఫియాగా ఏర్పడి ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మాత్రమే సంబంధిత అధికారులు కన్ని రోజులు హడావుడి చేస్తున్నారు. తర్వాత చూసీ చూడనట్లు వ్యవహిస్తున్నారు. దీంతో సూర్యపేట జిల్లా లింగ నిర్ధారణకు, అబార్షన్లకు కేరాఫ్‌గా మారింది.సూర్యపేట జిల్లా కేంద్రంలోని కొన్ని ఆస్పత్రులు భ్రూణ హత్యలకు ప్రసిద్ధ చెందాయి. ఇటీవల కోదాడ ప్రాంతంలోనూ లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది ఆర్ఎంపీలు మీడియేటర్లుగా ఉంటూ ఈ దందా సాగిస్తున్నారు. తద్వారా ఇటు ఆస్పత్రులు లక్షల్లో, ఆర్ఎంపీలు వేలల్లో సంపాదిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే చిన్న చిన్న క్లీనిక్‌లలో గుట్టు చప్పుడు కాకుండా అబార్షన్లు చేస్తున్నారు. ప్రత్యక్షంగా పట్టుబడినా.. జరిమానాలు విధించినా.. కేసులు నమోదు చేసినా.. వెనక్కు తగ్గడం లేదు.భ్రూణ హత్యలను నియంత్రించేందకు ప్రభుత్వం పీసీ?పీఎన్‌డీటీ(ప్రీ కన్‌సెప్షన్, ప్రీ నెటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్) చట్టంపై ప్రజలకు అవాహన కల్పిస్తున్నారు. ఈమేరు రాష్ట్ర వ్యాప్తంగా వంద రోజుల కార్యక్రమం చేపట్టారు. ప్రస్తుతం అది కొనసాగుతోంది. ఇక సూర్యపేట జిల్లాలో ఈమేరకు కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామీణులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. చట్ట ప్రకారం లింగ నిర్ధారణ చేసే వారికి, స్కానింగ్ నిర్వహించే వైద్యులకు, కుటుంబాలకు గరిష్టంగా ఏడేళ్ల జైలు శిక్ష, రూ.50 వేల జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి. అయితే సూర్యపేట జిల్లాలో ఈ చట్టాన్ని యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. అధికారులు హెచ్చరికలకే పరిమితం కావడంతో నిర్వాహకులు వాటిని లెక్కచేయడం లేదని తెలుస్తోంది.

ఇటీవల కొన్ని చర్యలు..

ఇదిలా ఉంటే.. లింగనిర్ధారణ, అబార్షనుల చేసే ఆస్పత్రులపై అధికారుల కొరడా ఝుళిపిస్తున్నారు.

? ఏడాదిన్నర క్రితం సూర్యాపేటలోని ఓ వైద్యురాలు గర్భవిచ్ఛిత్తి చేస్తున్నట్లు గుర్తించారు. ఆమెకు జరిమానా విధించారు.

? ఏడాది క్రితం ఎంజీ రోడ్డులోని ఓ క్లినిక్‌లో మహిళలకు అబార్షన్లు చేస్తున్నట్లు గుర్తించారు. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి క్లినిక్ సీజ్ చేశారు.

? రామలింగేశ్వర థియేటర్ రోడ్డులోనూ మరో ప్రైవేటు ఆస్పత్రిని ఇదే కేసులో సీజ్ చేశారు.

ఇలా అధికారులు చర్యలు తీసుకుంటుంటే నిర్వాహకుల మాత్రం పేర్లు మార్చి మళ్లీ కొత్తగా నిర్వహిస్తున్నారు. అందులోనూ అదే దందా కొనసాగిస్తున్నారు. దీంతో అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా లింగనిర్ధారణ, భ్రూణహత్యలు కొనసాగుతున్నాయి.ఆడపిల్లలను ఇప్పుడు లక్ష్మీదేవిగా భావిస్తున్నారు. చాలా మందిలో ఈమేరకు అవగాహన వచ్చింది. అయినా సూర్యపేట జిల్లాలో మాత్రం ఇప్పటికీ ఆడపిల్లలపై వివక్ష కొనసాగుతోంది. అందుకే ఈ జిల్లాలో స్త్రీపురుష నిష్పత్తి తగ్గుతోంది. ముఖ్యంగా గ్రామీణులు, తండాల ప్రజలు ఆడపిల్లలను వద్దనుకుంటున్నారు. చదువుకున్నవారు కూడా ఆడపిల్లలపై వివక్ష చూపుతున్నారు. దీంతో గర్భంలోనే ఆడపిల్లలను చంపేస్తున్నారు. ఇక కొన్ని వివాహేతర సంబంధాల కారణంగా గర్భ విచ్ఛిత్తి చేస్తున్నారు.

# హైదరాబాద్ లోనూ టీ స్క్వేర్...

హైదరాబాద్, తెలంగాణ రాజధాని, విశ్వనగరంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ అంటే అందరికీ గుర్తుకు వచ్చేది చార్మినార్, గోల్కొండ కోట, హైటెక్‌సిటీ.. తదితర కట్టడాలు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ పలు ఐకానిక్ కట్టడాలు నిర్మించింది. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కొత్త సెక్రటేరియట్ భవనం, అమరవీరుల స్థూపం, భారీ అంబేద్కర్ విగ్రహం, దుర్గం చెరువుపైన కేబుల్ బ్రిడ్జ్, పోలీసుల కమాండ్ కంట్రోల్ టవర్, టీ?హబ్ ఇలా పలు ల్యాండ్ మార్క్ కట్టడాలను నిర్మించి.. హైదరాబాద్‌కు కొత్త అందాలు తెచ్చింది.తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా తమ మార్కు ఉండాలని భావిస్తోంది. తెలంగాణ ఇచ్చిన పార్టీగా, తమ పాలనకు గుర్తుగా మిగిలేలా మరో ఐకానిక్ కట్టడం నిర్మించాలని యోచిస్తోంది. అగ్రరాజ్యం అమెరికాలోని న్యూయార్క్‌లో ఉన్న టైమ్స్ స్క్వేర్ తరహాలో.. హైదరాబాద్‌లో 'టీ?స్క్వేర్' నిర్మించాలని నిర్ణయించింది. 'టీ? స్క్వేర్' నిర్మించి హైదరాబాద్ సిగలో మరో ఐకానిక్ ల్యాండ్ మార్క్‌ను చేర్చాలని రేవంత్‌రెడ్డి సర్కార్ భావిస్తోంది.కాంగ్రెస్ సర్కార్ నిర్మించ తలపెట్టిన టీ?స్క్వేర్ నిర్మాణం కోసం ప్రభ్వుం టెండర్లు కూడా పిలిచింది. ఆకాశాన్నంటే బిల్డింగులు, అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు ల్యాండ్ మార్క్‌గా ఉన్న రాయదుర్గం, బయోడైవర్సిటీ ప్రాంతాల్లో టీ ? స్వేర్ నిర్మించాలని నిర్ణయించింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ టెండర్లు ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేసింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న రాయద్గుం ప్రాంతంలో.. ఈ టీ?స్క్వేర్ నిర్మించటం వల్ల ఆ ప్రాతానికి మరింత ఆకర్షణ తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. ఈ ప్రాంతానికి టీజీఎస్‌ఆర్టీసీ, హైదరాబాద్ మెట్రో రైల్ సర్వీస్‌లు నడుస్తున్నాయి. మరింత ప్రజాదరణ పొందాల్సి అవసరం ఉన్న నేపథ్యంలో రాయదుర్గంలో వినోద కేంద్రాలు, కొలాబరేషన్ జోన్స్, వాణిజ్య కూడళ్లతో కూడిన ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారాలని ప్రభుత్వం భావిస్తోంది.న్యూయార్క్‌లో టైమ్స్ స్వేర్ నిర్మాణంతో అక్కడ వాణిజ్య కూడలి అభివృద్ధి చెందింది. ఈ నేపథ్యంలో టీ?స్వేర్ నిర్మాణంతో తెలంగాణలోని రాయదుర్గం కూడా వాణిజ్య పరంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. న్యూయార్క్‌లో ఉన్న టైమ్స్ స్క్వేర్.. వాణిజ్య కూడలిగానే కాకుండా.. పర్యాటక ప్రదేశంగా, వినోద కేంద్రంగా ఉంది.

వ్యాపార ప్రకటనలు చేయడానికి డిజిటల్ బిల్‌బోర్డ్‌ల ద్వారా ఈ ప్రాంతం వెలిగిపోతుంది. ఈ క్రమంలోనే.. రాయదుర్గంలోనూ టీ? స్క్వేర్ ద్వారా అలాంటి వాతావరణాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే.. ప్రాజెక్ట్ కోసం పేరున్న ప్రైవేట్ డెవలపర్‌లను గుర్తించి, ఎంపిక చేసేందుకు బిడ్ ప్రక్రియను నిర్వహించనున్నారు. ఈ మేరకు టెండర్లను ఆహ్వానించారు.టీ?స్క్వేర్ ప్రకటనతో రాజధాని హైదరాబాద్ వాసుల్లో ప్రత్యేక ఉత్సాహం కనబడుతోంది. ఈ ప్రాజెక్ట్ హైదరాబాద్ ఖ్యాతిని మరింతగా మెరుగుపరచడమే కాకుండా ప్రధాన పర్యాటక, వాణిజ్య కేంద్రంగా కూడా మారనుందని నగరవాసులు భావిస్తున్నారు. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో ఇలాంటి ఐకానిక్ టవర్లు రావాల్సిన అవసరం కూడా ఉందని అభిప్రాయపడుతున్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం యత్నం

హైదరాబాద్, తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీ ఎన్పీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) కర్నాటి వరుణ్ రెడ్డి విద్యుత్తు సంబంధ సమస్యలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. టీజీ ఎన్పీడీసీఎల్ పరిధిలో వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. విద్యుత్తు అంతరాయాలను తగ్గించడంతో పాటు అందుబాటులో ఉన్న సాంకేతికను అందిపుచ్చుకునేందుకు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే టీజీ ఎన్పీడీసీఎల్ పరిధిలో అస్సెట్ మ్యాపింగ్ ట్రాకింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సంస్థ పరిధిలోని అన్ని 33 కేవీ, 11 కేవీ స్తంభాలకు యూనిక్ పోల్ నెంబర్ పెయింటింగ్ ప్రక్రియను ప్రారంభించారు.ఈ పద్ధతితో విద్యుత్తు సంబంధ సమస్యలు తొందరగా పరిష్కరించేందుకు అవకాశం ఉండటంతో పాటు అంతరాయాలను అరికట్టే వీలుంటుందని సీఎండీ కర్నాటి వరుణ్ తెలిపారు. ఈ మేరకు ఇప్పటికే ఎన్ పీడీసీఎల్ ఆఫీసర్లు, సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.టీజీ ఎన్పీడీసీఎల్ లో అస్సెట్ మ్యాపింగ్ వల్ల స్తంభాల వారీగా పెట్రోలింగ్ సులభంగా చేపట్టే అవకాశం ఉంటుందని సీఎండీ వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేగా కుండా మెయింటెనెన్స్ ను కూడా ఎప్పటికప్పుడు ట్రాక్ చేసే వీలు ఉంటుందని తెలిపారు. అంతరాయాలు, ట్రాన్స్ ఫార్మర్ల వైఫల్యాలు కూడా ట్రాక్ చేసుకునే సౌల్యభ్యం ఉంటుందని పేర్కొన్నారు.ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఆ పోల్ నెంబర్ ద్వారా అక్కడి లోకేషన్ మ్యాపింగ్ తెలుసుకునే ఆస్కారం ఉంటుందని, వెంటనే అక్కడికి వెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరించవచ్చని వెల్లడించారు. దీని ద్వారా అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని, ముందస్తు సమాచారం తెలుసుకోవడానికి, సమస్యలు ఏర్పడక ముందే గుర్తించడానికి ఎంతో దోహద పడుతుందని సీఎండీ వివరించారు.కరెంట్ పోల్స్ కు యూనిట్ నెంబర్ కేటాయింపు ప్రక్రియ వేగంగా సాగుతోందని, ఇప్పటివరకు సుమారుగా 1,862 ఫీడర్లకు నెంబరింగ్ ప్రక్రియ పూర్తయ్యిందని సీఎండీ వరుణ్ రెడ్డి తెలిపారు. వాటి డిజిటలైజేషన్ తో పాటు ప్రీ మాన్సూన్ ఇన్ స్పెక్షన్ కూడా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మిగతా ఫీడర్లను రాబోయే రెండు నెలల సమయంలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని సీఎండీ వివరించారు.ప్రీ మాన్సూన్ ఇన్ స్పెక్షన్ (పీఎంఐ) లో భాగంగా ముందస్తు విద్యుత్ లైన్ల నిర్వహణ కార్యక్రమం చేపట్టి, ఎప్పటికప్పుడు పీఎంఐ ఆప్ లో వివరాలు అప్ లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. పోల్ నెంబర్ పెయింటింగ్ ద్వారా అస్సెట్ మ్యాపింగ్ చేసిన అన్ని రకాల విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లను సమయానుసారంగ నిర్వహణ చేపట్టడంతో పాటు అప్ గ్రేడ్ చేసేందుకు కూడా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ తద్వారా సమస్యలను పరిష్కరించడం, అంతరాయాల సమయాన్ని తగ్గించడంతో పాటు వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సరఫరా అందించేం దుకు పక్కా ప్రణా ళిక ప్రకారం ముందుకెళ్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరింత సాకేంతి కతకు అందుబాటులోకి తీసుకు వచ్చి విద్యుత్తు సంబంధ సమస్యలపై స్పెషల్ ఫోకస్ పెట్టనున్నట్లు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వివరించారు.

# వరదల పట్ల అవగాహన పెంచుకోవాలి

**– ఏ కమలాకర్ ఎస్ ఐ పసర పోలీస్ స్టేషన్**



గోవిందరావుపేట: వరదల పట్ల సమీప గ్రామాల ప్రజలు అవగాహన పెంచుకోవాలని పసర పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఏ కమలాకర్ అన్నారు. సోమవారం మండలంలోని రాఘవపట్నం గ్రామంలో గ్రామ ప్రజలకు వరదలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.వర్షకాలం సంభవించు వరదలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గత అనుభవాల దృశ్య గ్రామం లో వరద తాకిడి పెరుగుతే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో గ్రామస్తులకు సూచనలు చేయటం జరిగింది. ఏదైనా ప్రమాదం అనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని, వరద ముంపు కు గురి కావటానికి అవకాశం ఉన్న ప్రాంతాల వారు వర్ష తీవ్రత బట్టి వరద తాకిడిని అంచనా వేస్తూ ముంపు ప్రాంతాన్ని కాలి చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్ల వలిసి ఉంటుందన్నారు.

# మళ్లీ అధికారంలోకి వస్తాం... తడాఖా చూపిస్తాం

హైదరాబాద్, అధికారం కోల్పోయిన తర్వాత ప్లాన్ ప్రాకారం వైసీపీ నేతలపై కుట్ర జరుగుతోందని ఆరోపించారు ఆ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి. ఓ అధికారితో సంబంధం ఉందంటూ వచ్చిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఓ గిరిజన మహిళను అనవసరంగా ఇందులోకి లాగి పెద్ద తప్పు చేశారని హెచ్చరించారు. ఓ ఎంపీగా ఉన్నందున రకరకాల పనులపై చాలా మంది వస్తుంటారని అలాంటి వారందరితో సంబంధాలు అంటగడతారా అని ప్రశ్నించారు. వ్యక్తిగత పనులు, ఇతర అవసరాల కోసం చాలా మంది జర్నలిస్టులు కూడా తన వద్దకు వచ్చారని వారితో కూడా తనకు సంబందాలు ఉన్నాయా అని ప్రశ్నించారు విజయసాయి రెడ్డి. ఇలాంటి ఆరోపణలు, తప్పుడు విమర్శలకు విజయసాయిరెడ్డి భయపడే వ్యక్తి కాదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా విజయసాయి రెడ్డి అనే వ్యక్తి తప్పు చేయడని స్పష్టం చేశారు. తాను తప్పు చేసినట్టైతే కచ్చితంగా వెంకటేశ్వర స్వామి శిక్షిస్తాడని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాల్సిన రాజ్యాంగంలో నాల్గో స్తంభమైన మీడియా ఇలాంటివి చేస్తుండటం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు విజయసాయిరెడ్డి. తనపై ఓ సెక్షన్ మీడియా కక్ష కట్టిందని అందుకే ఆధారాల్లేని ఆరోపణలతో వ్యక్తిత్వ హననానికి పూనుకున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి స్టోరీలు వేసిన ప్రతి ఒక్క మీడియా మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. ఆధారాల్లేకుండా ఓ మహిళను కించపరచడమే కాకుండా తన క్యారెక్టర్‌ను దెబ్బతీసేలా కథనాలు ప్రచారం చేసిన వారిపై లోక్‌సభలో పోరాడుతానన్నారు. న్యాయస్థానంలో కూడా పరువునష్టం దావా తానే వేస్తున్నట్టు పేర్కొన్నారు. ఎడిటర్ గిల్డ్, ప్రెస్ కౌన్సిల్, జాతీయ మహిళా కమిషన్, గిరిజన శాఖ, ఇతర అన్ని వర్గాలను కలిసి జరిగిన వాస్తవాలను వివరిస్తామన్నారు విజయసాయిరెడ్డి. ఐదేళ్ల తర్వాత కచ్చితంగా వైసీపీ అధికారంలోకి వస్తుందని లేదంటే మధ్యంతర ఎన్నికలు వచ్చినా తాము అధికారంలోకి వస్తామన్నారు విజయసాయిరెడ్డి. తాము అధికారంలోకి వస్తే ఇప్పుడు తోక జాడించిన వారందరి తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. ఓ వ్యక్తిపై ఆరోపణలు వస్తే ఆ వ్యక్తి వివరణ తీసుకోవాలన్న ఆలోచన లేకుండా స్టోరీలు టెలికాస్ట్ చేయడం, డిబేట్స్ పెట్టడమేంటని నిలదీశారు. వారంతా క్షణాపణలు చేప్పేలా చేస్తామన్నారు. ఇకపై వారిని అనుక్షణం విజయసాయిరెడ్డి వెంటాడుతారని ఎందుకు ఆయనతో పెట్టుకున్నామనే స్థితికి తీసుకొస్తామన్నారు. అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం పని చేస్తున్న తన లాంటి ఎంపీపై ఇలాంటి ఆరోపణలు చేయడం క్షమించరాని నేరమన్నారు విజయసాయి రెడ్డి. హద్దులు మీరి ఇష్టానుసారాంగా ఆధారాలు లేకుండా అదివాసీ స్త్రీతో సంబంధం ఉన్నట్టు చెబుతున్నారు. ఈ కుట్ర వెనుక ఉన్నవారెవరు? తనకు వ్యతిరేకంగా అనైతికంగా ప్రవర్తించిన వ్యక్తులంతా చట్టానికిలోబడి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతిపక్షంలో ఉన్నా సరే విజయసాయి రెడ్డి పట్టుబడితే ఎంతవరకైనా వెళ్తాడని అన్నారు. ఎంపీగా తనకు ఉన్న అధికారాలను ఉపయోగించుకొని వెంటాడతానన్నారు. దీన్ని ప్రచారం చేసిన వారందరిపై చర్యలు తీసుకోబోతున్నానని హెచ్చరించారు. ఏం చేసినా ముందే చెప్పి చేస్తా అన్నారు విజయసాయి రెడ్డి. ఇలాంటి లెటర్ అందితే రహస్యంగా విచారణ చేయాల్సిన అధికారి బుద్ధిలేకుండా మీడియాకు లీక్ చేశారని ధ్వజమెత్తారు విజయసాయిరెడ్డి. దానిపై సరైన వివరణ తీసుకోకుండానే మీడియా కథనాలు రాసిందని మండిపడ్డారు. ఓ సామాజిక వర్గానికి చెందిన మీడియానే దీన్ని ప్రసారం చేశాయన్నారు. ఒక వ్యక్తి చేసిన ఆరోపణలతో ఓ మహిళ క్యారెక్టర్‌పై దాడి చేస్తారా అని ప్రశ్నించారు. తన క్యారెక్ట్‌ను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించారు. ఎవరో సంబంధం లేదని మహిళతో ఎలా సంబంధాలు ఎందుకు అంటగడుతున్నారని నిలదీశారు. రెండున్నరేళ్ల క్రితం ఛానల్ స్టార్ట్ చేద్దామని అనుకుంటే జగన్ చెప్పారని మానుకున్నట్టు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఇప్పుడు ఎవరు చెప్పినా వినదల్చుకోలేదని తన ఛానల్ స్టార్ట్ చేయబోతున్నట్టు ప్రకటించారు. కులమీడియా తీరును ఎండగడతానని... న్యూట్రల్‌గా ఉంటూ ఛానల్‌ను నడుపుతానన్నారు. విజయసాయి రెడ్డి ఏ పార్టీలో ఉన్నా ఛానల్ మాత్రం న్యూట్రల్‌గానే ఉంటుందని స్పష్టం చేశారు. నెల రోజుల్లోనే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరకేత మొదలైందన్నారు విజయసాయిరెడ్డి. దీన్ని బట్టి చూస్తుంటే 2029లో కచ్చితంగా వైసీపీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. ఇప్పుడు జరిగిన ఘటన ప్రభుత్వ అంతానికి ఆరంభమని అభిప్రాయపడ్డారు. ఇలాంటి తప్పులు చేస్తూ వెళ్తుంటే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని తప్పు చేసినట్టు నిరూపించి ఏ శిక్ష అయినా వేసుకోవచ్చని సవాల్ చేశారు. తాను ఏం చేసిన ప్రజల కోసమే చేశానని తన స్వార్థం కోసం చేసిందేమీ లేదన్నారు. అందుకే కొందరు నేతలు చేస్తున్న ఆరోపణలకు భయపడాల్సిన పని లేదన్నారు. మదన్ మోహన్ అనే వ్యక్తి ఎవరో తెలియదన్నారు. స్కాలర్‌షిప్ కోసం ఒకట్రెండు సార్లు మాత్రమే కలిసినట్టు పేర్కొన్నారు.

# ఇంకా కనిపించని బాలిక ఆచూకీ

కర్నూలు, నంద్యా జిల్లా పగిడ్యాల మండలం మచ్చుమర్రిలో బాలికపై అత్యాచార ఘటనలో ఇంకా సస్పెన్స్ వీడలేదు. గత6 రోజులుగా మైనర్ మృతదేహం కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నా గుర్తించలేకపోయారు. ఇంకా గాలింపు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే, బాలికపై దారుణానికి ఒడిగట్టిన ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, వారు పూటకో మాట చెబుతూ పోలీసులకు చుక్కలు చూపిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం అప్రోచ్ కాలువలో పడేశామని నిందితులు చెప్పగా.. పోలీసులు మత్స్యకారులు, గత ఈతగాళ్లతో గాలింపు చేపట్టారు. ఎంత జల్లెడ పట్టినా ఫలితం లేకపోవడంతో నిందితులను మరోసారి రహస్య ప్రదేశంలో విచారించారు. రెండు రోజుల క్రితం గ్రామ సమీపంలోని శ్మశానంలో పడేశామని చెప్పగా.. మచ్చుమర్రితో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని శ్మశాన వాటికల్లోనూ గాలింపు చేపట్టారు. తాజాగా, బాలిక మృతదేహాన్ని కృష్ణా నదిలో పడేశామని చెప్పగా.. ఎన్టీఆర్‌ఎఫ్ బృందాలతో గాలిస్తున్నారు. మైనర్ బాలురుతో సహా వారి తల్లిదండ్రులు పోలీసుల అదుపులో ఉన్నారు. డీఐజీ స్థాయి అధికారి కేసును ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ఇప్పటివరకూ బాలిక మృతదేహం లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ బిడ్డ మృతదేహాన్నైనా తమకు అప్పగించాలని కన్నీటితో వేడుకుంటున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన నెలకొంది. బాలికపై అత్యాచార ఘటనను నిరసిస్తూ ఆదివారం గ్రామంలో వీఆర్పీఎస్ నాయకులు ఆందోళన చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకుని బాలిక మృతదేహం త్వరగా కనిపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం మచ్చుమర్రి గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల చిన్నారి గత ఆదివారం వీధుల్లో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటోంది. ఇదే సమయంలో అదే గ్రామానికి చెందిన ముగ్గురు బాలురు బాలికను ఆడుకుందామని మాయమాటలు చెప్పి ఓ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టారు. వీరి అఘాయిత్యాన్ని భరించలేక బాలిక మృతి చెందగా భయంతో మృతదేహాన్ని ఎత్తిపోతల ప్రాజెక్ట్ దగ్గర కాలువలో పడేశారు. బాలిక ఆచూకీ తెలియక ఆందోళన చెందిన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించగా.. వారు డాగ్ స్క్వాడ్ బృందాలతో పాప కోసం గాలించారు. ఘటనా స్థలంలో ఆధారాలతో ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. బాలికపై అత్యాచారం చేసి చంపేశామని నిందితులు పోలీసు విచారణలో అంగీకరించగా.. వారు చెప్పిన వివరాల ప్రకారం పోలీసులు గాలింపు చేపడుతున్నారు. కాలువలో తీవ్రంగా గాలించినా బాలిక మృతదేహం లభ్యం కాలేదు. ఇప్పుడు కృష్ణా నదిలో సైతం గాలింపు చేపడుతున్నారు. మరోవైపు, ఈ ఘటనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం తీవ్రంగా స్పందించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు తెలిపారు. అటు, ఈ ఘటన మరువక ముందే విజయనగరం జిల్లాలో మరో దారుణం జరిగింది. ఊయలలో ఉన్న 6 నెలల పసికందుపై తాత వరుసయ్యే వ్యక్తి అఘాయిత్యానికి ఒడిగట్టాడు. రామభద్రాపురం మండలంలో ఈ ఘోరం జరిగింది. చిన్నారిపై దారుణాన్ని గుర్తించిన తల్లి, గ్రామస్థులు నిందితున్ని పట్టుకునేందుకు యత్నించగా పరారయ్యాడు. చిన్నారికి తీవ్ర రక్తస్రావం జరగ్గా తల్లిదండ్రులు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కట్టుకున్న భర్తే యముడు

హైదరాబాద్, కట్టుకున్న భర్తే కాల యముడిగా మారాడు. జీవితాంతం గుండెలపై పెట్టుకుని పెంచాల్సిన తండ్రే బిడ్డల గొంతు నులిమేశాడు. ప్రాణాలు పోసే వైద్యుడే కర్కోటకుడిగా మారి భార్య, ఇద్దరి పిల్లలను హతమార్చేశాడు. తన చేతులతోనే చంపేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. ఆఖరికి శవ పరీక్ష నిర్వహించడంతో హత్య వ్యవహారం బయటపడింది. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో రెండు నెలలు కిందట తల్లి, ఇద్దరు కుమార్తెలు మృతి చెందిన వ్యవహారం మిస్టరీగా మారింది. ఈ మృతిపై అనేక అనుమానాలు నెలకొనడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి శవ పరీక్ష నిర్వహించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వీరిని ఆమె భర్త బోడా ప్రవీణ్ కుమార్ హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించినట్టు పోలీసులు నిర్ధారించారు. 45 రోజులు తరువాత నిర్వహించిన శవ పరీక్షలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. విషం కలిపిన ఇంజెక్షన్ ఇచ్చి భార్యను సదరు వైద్యుడు హత్య చేశాడు. ఇదే విషయం పోస్టుమార్టం రిపోర్ట్‌లో వెల్లడైంది. ఈ ఏడాది మే 28న బాబోజీ తండాకు చెందిన డాక్టర్ బోడా ప్రవీణ్, తన భార్య కుమారి (25), కుమార్తె కృషిక (4), తనిష్క(3)తో కలిసి కారులో మంచుకొండ నుంచి హర్యాతండాకు బయలుదేరారు. గ్రామం నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే కారు ప్రమాదానికి గురైంది. కారుకు అడ్డంగా వచ్చిన కుక్కను తప్పించబోయి కారు రహదారి పక్కకు దూసుకెళ్లి చెట్టును ఢీకొట్టింది. అనంతరం రహదారిపై వెళ్తున్నవారు కారులోని వారిని బయటకు తీసి అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అప్పటికే కృషిక, తనిష్క మృతి చెందారు.

అపస్మారక స్థితిలో ఉన్న కుమారిని స్థానికులు 108 అంబులెన్స్‌లో సిబ్బంది సహాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే కుమారి మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ ప్రమాద ఘటనలో ప్రవీణ్‌కు స్వల్ప గాయాలు కావడంతో అతని బంధువుల్లో అనుమానాలు వ్యక్తమయ్యాయి. ముందు ప్రవీణ్ ను బంధువులే ఆటోలో మరో ఆస్పత్రికి తరలించారు. అయితే, ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం, వారి శరీరంపై ఎటువంటి గాయాలు లేకపోవడం, ప్రవీణ్‌కు మాత్రం స్వల్ప గాయాలు కావడంతో కుమారి కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. భర్త ప్రవీణే చంపి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించడాని మృతిరాలి బంధువులు ఆరోపించారు. కుమారి బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టరు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఘటన జరిగిన రోజు పోలీసులు కారును తనిఖీ చేశారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన పోలీసులకు ఖాళీ సిరంజి కారులో దొరికింది. ఆ సిరంజీని ఎఫ్ఎస్ఎల్‌కు పంపించగా విషం కలిపిన ఇంజెక్షన్ ఇచ్చినట్టు తేలింది. దీంతో పోలీసులు అనుమానం మరింత రెట్టింపు అయింది. వెంటనే ప్రవీణ్ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని పోలీసులు తనిఖీ చేయగా అందులో కూడా కీలక ఆధారం పోలీసులకు లభ్యమైంది. అధిక మోతాదులో మత్తు ఇంజక్షన్ ఇస్తే ఎన్ని గంటల్లో చనిపోతారనే విషయాలను ప్రవీణ్ గూగుల్‌లో సెర్చ్ చేసినట్టు తేలింది. పోస్టుమార్టం నివేదిక, ఎఫ్ఎస్ఎల్ నివేదిక ఆధారంగా నిందితుడిపై హత్యకేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

# స్టాంపులు, రిజిస్ట్రేషన్లా శాఖను పునర్వ్యవస్థీకరించాలి

జిల్లాల పునర్విభజనలో భాగంగా వరంగల్ జిల్లాను ఆరు జిల్లాలుగా విభజించిన తెలంగాణ ప్రభుత్వం స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖను పునర్వ్యవస్థీకరించకపోవడం పరి విమర్శలకు సావిస్తోంది. జిల్లాల విభజన సమయంలో స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖపై అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం మూలంగా ఆ శాఖ ఇప్పటికే అలాగే ఉండిపోవడం తో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. జిల్లాల విభజన సమయంలో అధికారులకు ప్రజలకు పాలనపరమైన విధానాలకు అనువుగా ఉండే రీతిలో ఆయా మండలాలను ఒక యూనిట్ గా చేసి జిల్లాలో చేర్చడం జరిగింది. అయితే జిల్లాలోని రిజిస్ట్రేషన్ శాఖ ఇప్పటికి మారకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వాపోతున్నారు. వరంగల్,వరంగల్ పోర్ట్, హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్న మూడు సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో మండలాల విభజన సక్రమంగా జరగకపోవడం పట్ల ప్రజలు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా గా ఉన్న సమయంలో ఏర్పాటైన సబ్ రిజిస్టర్ కార్యాలయాల ఏర్పాటు హేతుబద్ధంగా జరగలేదన్న విమర్శలు ఉన్నాయి. ఆ క్రమంలో జిల్లాలోని వివిధ సభ్యుల కార్యాలయాలలో రెండు మూడు ఆ పైన మండలాలు కలిగిన సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉన్నాయి. వరంగల్ హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉండబడిన వరంగల్ రూరల్ వరంగల్ పోర్ట్ హనుమకొండ సబ్ రిజిస్టర్ పరిధిలో ఉన్న మండలాల విభజన సహేతుకంగా, హేతుబద్ధంగా జరగలేదని దాంతో ఆయా మండలాల గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోతున్నారు. జనగాం, మహబూబాబాద్, హనుమకొండ, పరకాల , నర్సంపేట తో పాటు ఇంకొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఎక్కువ మండలాలు ఉండడం కొన్నింటిలో తక్కువ మండలాలు ఉండి కార్యాలయాలను నిర్వహణ చేయడం కష్టసాధ్యంగా మారిందని పేరు చెప్పడానికి ఇష్టం లేని అధికారులు అంటున్నారు. వరంగల్ రూరల్ పరిధిలో గతంలో గీసుకొండ సంగేమ్ మండలాలు పూర్తిగా ఉండగా వరంగల్ మండలం సగం గ్రామాలతో ఉండేది. దాంతో వరంగల్ మండల ప్రజలు సుదీర్ఘకాలం హనంకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్లు చేసుకోవడం ఆర్థికంగా భారవతమే కాకుండా ప్రయాణానికి తీవ్రంగా ఇబ్బందులు పడవలసి వచ్చేదని ఆవేదన పడ్డ సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇటీవల రిజిస్ట్రేషన్స్ స్టాంప్ ల శాఖ వరంగల్ మండలంలోని మిగిలిన గ్రామాలతో పాటు హనంకొండ మండలంలోని కొన్ని గ్రామాలను వరంగల్ రూరల్ పరిధిలోకి చేర్చారు. దీని మూలంగా వరంగల్ పోర్ట్ పరిధిలో ఉన్న ఐనవోలు మండలం పూర్తిగా హన్మకొండ సబ్ రిజిస్టర్ పరిధిలోకి వెళ్ళింది. దాని కారణంగా వరంగల్ పోర్ట్ కార్యాలయం ఒకే మండల పరిధిలో ఉండడం పట్ల పలు విమర్శలకు తావిస్తుందని మండల ప్రజలు వాపోతున్నారు. జిల్లాకో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలి. జిల్లా ప్రజలకు పాలనపరమైన సౌలభ్యాన్ని అందించాలంటే ప్రతి జిల్లాకు కొత్తగా ఆర్వో ఆఫీస్ ఏర్పాటు చేయాలని ప్రజలు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలు ఏర్పాటు సమయంలో ఆయా మండలాలను ఒక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కేంద్రంగా మండలాలను ఉంచకపోవటం పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాల విభజన ఎంత సమగ్రంగా జరిగిందో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల ఏర్పాటు సైతం అంతే అసమగ్రంగా జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న హెడ్ ఆఫీసును పునర్వ్యవస్థీకరించి ఆయా జిల్లాల పరిధిలో ఒక్కో హెడ్ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాల పునర్వ్యవస్థీ కరణ జరిగినట్టుగానే స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖను పునర్వ్యవస్థీకరించి జిల్లాకు రిజిస్ట్రేషన్ హెడ్ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. రెవెన్యూ, పోలీసు శాఖను విభాగా లను విభజించిన ట్టుగానే స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖను విభజించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అదే విదంగా సబ్ రిజిస్టర్ కార్యాలయా లను నూతనంగా ఏర్పాటు చేసి మండలాల విభజన సాహేతుకంగా జరగాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఒక సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో ఐదు ఆరు మండలాలు ఉండటం మరో సబ్ రిజిస్టర్ పరిధిలో ఒకటి రెండు మండలాలు ఉండడం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖకు చెందిన అధికారులు వీటిపై దృష్టి సారించి మండలాన్ని ఒక యూనిట్ గా ఆయా సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో ఉండే విధంగా చర్యలు తీసుకొని విభజన చేపట్టడంతో పాటుగా హెడ్ ఆఫీస్ ను ఏర్పాటు చేసి ప్రజలకు పాలనాపరమైన సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా సబ్వేసర్ కార్యాలయాలలో సిబ్బంది కొరత ఉండడం అక్కడ పనిచేస్తున్న అధికారులపై భారం పడుతుందని పంపుతున్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

### బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల :బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు . గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు.

# ప్రజావాణి సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు పి.రాంబాబు, గౌతమ్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 91 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

### డెంగ్యూ నివారణకు చర్యలు

జిల్లాలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అన్ని ఆఫీసుల్లో ఫాగ్ స్ప్రే చేయించాలనన్నారు., జిల్లా అంత చేసి కలెక్టరేట్ లో సైతం సానిటేషన్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, ఆనంద్ కుమార్, ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణలు పరీక్షలు చేస్తూ అబార్షన్లకు పాల్పడుతున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

హుజురాబాద్: హుజురాబాద్ జమ్మికుంట పట్టణాలలో ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ చేసి యదేచ్చ గా బృణ హత్యలకు పాల్పడుతున్న ఆసుపత్రులపై చర్య లు తీసుకుని బృణ హత్యలకు సహకరిస్తున్న వైద్యులను గుర్తించి వారి గుర్తింపును రద్దుచేసి క్రిమినల్ కేసులు నమో దు చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో ఈరోజు జిల్లా అడి షనల్ కలెక్టర్ కి యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ పర్లపల్లి నాగరాజులు ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ జమ్మికుంట ప్రాంతంలో విచ్చలవిడిగా వెలిసినటువంటి ఆసుపత్రులపై అదేవిధంగా స్కానింగ్ సెంటర్లు ల్యాబ్ ల పై చర్యలు తీసు కోని పేద ప్రజల వైద్య అవసరాలను ఆసరాగా చేసుకుని స్కానింగ్ లు పరీక్షల పేరిట వేలాది రూపాయలుదండు కుంటూ వైద్యాన్ని వ్యాపారం చేస్తున్నారు ఇట్టి ఆసుపత్రుల కు సంబంధించినటు వంటి వారికి సంబంధించిన మెడికల్ షాప్ లలోనే మందులు తీసుకోవాలని సూచిస్తూ మెడికల్ మాఫియా కొనసాగిస్తు న్నారు. గతంలో సైతం లింగనిర్ధారణ పరీక్షలు చేసి పట్టుబడిన ఆసుపత్రు లపై నామమాత్రపు చర్యలు తీసుకోవడం వల్లనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయి కావున ఇట్టి హాస్పటల్ లను గుర్తించి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నటువంటి సదరు ఆసుపత్రులపై స్కానింగ్ సెంటర్ లపై మెడికల్ షాప్ లపై శాఖాపరమైన చర్యలు తీసుకొవాలని ఫిర్యాదులో పేర్కొ న్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ కమటం సందీప్ తదితరులు పాల్గొన్నార.

# ప్రోటోకాల్ రగడ

రంగారెడ్డి: రంగారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ ఖిల్లా మైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన బోనాలకు సంబంధించి దేవాలయాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ రగడ తీవ్ర స్థాయికి దారి తీసింది. అధికారుల తీరుకు నిరసనగా వేదిక కింద కూర్చుని స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిరసన తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా లబ్ధిదారులు మాత్రమే లోపలికి పోలీసులు అనుమతిస్తారని చెప్పడం పై ఎమ్మెల్యే సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ లేని వ్యక్తులను వేదిక పైకి ఆహ్వానించవద్దని, అలా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ స్థానిక బీఆరెస్ నాయకులతో కలసి కార్యక్రమం వద్దనే బైటాయించారు. ఒకపక్క బీఆర్ఎస్ ఆందోళనలు కొనసాగిస్తుండగా... మరో పక్కా దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పలు ఆలయ కమిటీలకు బోనాల పండుగ ఉత్సవాల ఏర్పాట్లకు సంబందించిన చెక్కులను పంపిణి చేయడం జరిగింది.

# వడివడిగా రైతు భరోసా అడుగులు

హైదరాబాద్, తెలంగాణలో రుణమాఫీకి సంబంధించిన రోజుకో విషయం వెలుగులోకి వస్తోంది. ఇప్పటి వరకు అధికారిక ఉత్తర్వులు రాకపోయినా రోజు లీక్ మాత్రం రైతులను ఊరిస్తున్నాయి. ఇప్పుడు కుటుంబం యూనిట్‌గా రుణమాఫీ చేయనున్నారని తాజాగా అందుతున్న సమాచారం. దీనికి సంబంధించిన విధివిధానాలు ఇవాళ కానీ రేపు కానీ వెలువడే ఛాన్స్ ఉందన అంటున్నారు. రేషన్ కార్డు, లేదా పంచాయతీ శాఖ వద్ద ఉన్న రికార్డులు ఆధారంగా కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. దీనికి సంబంధించిన డేటాను కూడా సేకరించారని తెలుస్తోంది. దీని ఆధారంగానే ఫైనల్ లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేస్తారని చెబుతున్నారు.

ఫైనల్ జాబితాను సిద్ధం చేసిన తర్వాత ఆ రైతు కుటుంబానికి ఎన్ని బ్యాంకు ఖాతాల్లో అప్పులు ఎంత ఉన్నప్పటికీ గరిష్ఠంగా రెండు లక్షల రూపాయలు వరకు మాత్రమే మాఫీ చేయనున్నారు. విధివిధానాలు పూర్తి స్థాయిలో రెడీ అయిన తర్వాత గ్రామల వారీగా లిస్ట్ రెడీ చేస్తారు. తర్వాత బ్యాంకు అధికారులతో కలిసి ఫైనల్ జాబితా రూపొందిస్తారు. తెలంగాణ వ్యాప్తంగా రుణమాఫీ చే?యలంటే 31 వేల కోట్లు అవసరం అవుతాయని ప్రాథమికంగా నిర్ధారించారు. రుణమాఫీకి పీఎం కిసాన్ రూల్స్ పాటించాలని మొదటి నుంచి భావిస్తున్న ప్రభుత్వం ఆ దిశగానే ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు తీసుకున్న రుణాలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఐటీ కట్టే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులకు , రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వారికి రుణమాఫీ లేదని మొదటి నుంచి ప్రభుత్వం చెబుతూ వస్తోంది. చిరు ఉద్యోగులకు కాస్త ఊరట ఇవ్వాలని దీని కూడా ఓ స్లాబ్ పెట్టాలని భావిస్తోంది ప్రభుత్వం. ముందు పిఎం కిసాన్ రూల్స్ ప్రకారం రుణమాఫీ చేసి నిధులు మిగిలితే తర్వాత ప్రాధాన్యత కింద ఉన్న వారి రుణాలు మాఫీ చేయాలని భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే జాబితాను సిద్ధం చేయనున్నారు. మరోవైపు బంగారం కుదవపెట్టి వ్యవసాయ రుణాలు తీసుకోవాలని భావిస్తున్న వారికి కూడా రుణమాఫీ వర్తింపజేయాలని ప్రభుత్వ ఆలోచనగా ఉన్నట్టు సమాచారం. గ్రామీణ బ్యాంకుల్లో పట్టాదారు పాస్ బుక్‌ను జత చేసిన వాటికే దీన్ని వర్తింప చేయాలని కూడా చూస్తున్నారు. పట్టణాల్లో ఇలాంటి రుణాలు తీసుకుంటే వాటిని మినహాయించాలని చూస్తున్నారు. మరోవైపు రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ ఇంకా కొనసాగుతోంది. ప్రజాప్రతినిధులు కూడా ప్రజలతో మమేకమై వారి నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో పాలేరు నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పోలాల్లో పని చేస్తున్న మహిళలతో మాట్లాడారు రైతు భరోసా ఎలాంటి వారికి ఇస్తే బాగుటుందో అని వారిని ప్రశ్నించారు. వారు చెప్పిన సమాధానాలు సమస్యలను మంత్రి విని అక్కడి నుంచి బయల్దేరారు.ల

# ఏటీసీలుగా ఐటీఐలు

హైదరాబాద్, తెలంగాణలోని ప్రభుత్వ ఐటీఐలకు మహర్దశ పట్టనుంది. కాలానుగుణంగా ప్రస్తుత ఉద్యోగావసరాల మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐ(ఎఎ)లను ఆధునిక నైపుణ్య కేంద్రాలుగా (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్ - యఅ) తీర్చిదిద్దాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాల ఆధునికీకరణ ప్రాజెక్టును రూపకల్పన చేసింది. ఇందులో భాగంగా ఐటీఐలలో కొత్త ట్రేడ్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని మొత్తం 65 ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం మొదట భావించింది. అయితే.. తొలి దశలో 25 అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. జిల్లాల్లోని కొన్ని కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, స్థలాభావం సమస్యలు ఉండటం, మరికొన్ని అద్దె భవనాల్లో ఉండటం తదితర పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాదికి 25 ఐటీఐలను ఏటీసీలుగా మార్చాలని, వచ్చే ఏడాదికి మరో 25 కళాశాలల్లో ప్రాజెక్టు అమలు చేయాలని నిర్ణయించింది. తొలి దశలో హైదరాబాద్‌లో అత్యధికంగా ఐదు ఏటీసీలు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో ఏటా లక్ష మందికి నైపుణ్య శిక్షణ అందించాలనే లక్ష్యంతో దాదాపు రూ.2,700 కోట్ల ఖర్చుతో నైపుణ్య శిక్షణ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పలు కోర్సులు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మానవ వనరులు, తదితర సౌకర్యాలు కల్పించనున్నారు. ఈ ప్రాజెక్ట్ అమలు కోసం 'టాటా టెక్నాలజీస్'తో ఇటీవల ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఆ ప్రకారం కేంద్రాల ఆధునికీకరణ పనులు మొదలుపెట్టారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి మల్లేపల్లి ఐటీఐలో శంకుస్థాపన చేసిన ఏటీసీ కేంద్రం మూడు నెలల్లోనే అందుబాటులోకి వచ్చేలా వేగంగా పనులు జరుగుతున్నాయి.

ఉపాధికి గ్యారంటీ...

టాటా టెక్నాలజీస్ ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని ఐటీఐలను 'ఏటీసీ'లుగా తీర్చిదిద్దుతోంది. అక్కడి ప్రభుత్వాల సహకారంతో దిగ్విజయంగా కొనసాగిస్తోంది. టాటా సంస్థ 'పరిశ్రమ 4.0' పేరుతో దీర్ఘకాల, స్వల్ప వ్యవధి కోర్సులతోపాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల కోసం బ్రిడ్జి కోర్సులనూ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో ప్రొడక్ట్ డిజైన్ డెవలప్‌మెంట్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఐవోటీ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ప్రొడక్ట్ డిజైన్ డెవలప్‌మెంట్, ఆడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్, మోడ్రన్ ఆటోమేటివ్ మెయింటెనెన్స్, ప్రొటోటైపింగ్ ఇండస్ట్రియల్ రోబోటిక్స్ ఆర్క్ వెల్డింగ్, ఏఐ ఆధారిత వర్చువల్ వెల్డింగ్-పెయింటింగ్ తదితర కోర్సులు ఉన్నాయి. నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్(ఔఅఖ) గుర్తింపు ఉన్న ఆయా కోర్సులను పూర్తిచేసే వారికి ప్రముఖ కంపెనీల్లో ఉపాధికి ఢోకా ఉండదని సర్కారు భావిస్తోంది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే 'ఆధునిక నైపుణ్య కేంద్రాల్లో' కొత్త కోర్సుల బోధనకు సంబంధించి ఒక్కో కేంద్రానికి అదనంగా దాదాపు 12 నుంచి 15 వరకు ఫ్యాకల్టీలు అవసరం ఉంటుంది. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలలో బోధకుల పోస్టుల్లో దాదాపు సగం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొత్త కోర్సుల బోధనకు సిబ్బందిని ఔట్ సోర్సింగ్ విధానంలో నియమించుకోవాలని ఉపాధి కల్పన శాఖ భావిస్తోంది. అందుకు అనుగుణమైన విద్యార్హతలు కలిగిన వారిని ఎంపికచేసే బాధ్యతను టాటా సంస్థకే అప్పగించే అవకాశం ఉంది.

# ఆమెకు ఉచితం... అతడికి భారం

బెంగళూరు, ఉచితం.. ఈ పదం వినగానే భారతీయ పేద, మధ్య తరగతి జనాలకు ఎక్కడలేని ఉత్సహం వస్తుంది. ఫ్రీగా వస్తుందంటే అది మనకు అవసరమా.. కాదా అనే విషయం కూడా ఆలోచించరు. చితంగా వస్తుంది కాబట్టి తీసుకుందాం అని ఆలోచించేవారే ఎక్కువ. ఇక నేడు ఉచితం అయితే.. రేపటి పరిస్థితి ఏంటి అన్న ఆలోచన కూడా చేయరు. దీంతో ఎన్నికల వేళ.. అధికారం కోసం ఉచితంగా హామీలు ఇచ్చేస్తున్నారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడానికి తంటాలు పడుతున్నారు. ఇందుకు తాజాగా కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాహరణగా నిలిచింది.ఐదు గ్యారంటీల పేరుతో కర్ణాటకలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఉచిత హామీలకు ఆశపడి కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌ను గద్దెనెక్కించారు. అధికారంలోకి రాగానే ఉచిత హామీలు అమలు చేయడం ప్రారంభించారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే.. ఉచితాల కారణంగా ప్రభుత్వంపై భారం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో దానిని తగ్గించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చార్జీలు పెంపుపై దృష్టిపెట్టింది. జూన్‌లో పెట్రోల్, డీజిల్‌పై పన్ను 4 శాతం పెంచింది.తాజాగా త్వరలో ఆర్టీసీ చార్జీలు పెంచేందుకు సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని కర్ణాటక రోడ్డు రవాణా సంస్థ(కేఎస్ఆర్టీసీ) చైర్మన్ ఎస్ఆర్ శ్రీనివాస్ తెలిపారు.కర్ణాకలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నారు. ఈ పథకంతో ఆర్టీసీ ఆక్యుపెన్సీ భారీగా పెరిగింది. అయితే సంస్థకు వచ్చే ఆదాయం తగ్గిపోయింది. దీంతో ఏడాది తిరిగే సరికి సంస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో నిధులు సమీకరణపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా ధరలు పెంచనిదే.. బస్సులు నడపలేమని చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు. చార్జీల పెంపు కూడా 15 నుంచి 20 శాతం ఉండాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్య తీసుకునే నిర్ణయంపై చార్జీలు ఏమేరకు పెరుగుతాయనేది ఆధారపడి ఉంటుందని వెల్లడించారు. అయితే చార్జీల పెంపు మాత్రం తప్పదని మరోసారి స్పష్టం చేశారు.ఇక కర్నాటక ఆర్టీసీ చైర్మన్ ఈ పెంపునకు కొత్త కారణం చెప్పారు. రాష్ట్రంలో 2019 నుంచి బస్ చార్జీలు పెంచలేదని తెలిపారు. ఇక ఉద్యోగుల వేతనాలు కూడా పెంచలేదని వెల్లడించారు. 2020 నుంచి ఉద్యోగులు వేతనాలు పెంచాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే చార్జీలు పెంచాల్సి వస్తోందని తెలిపారు. గడిచిన మూడు నెలల్లో సంస్థక రూ.295 కోట్ల నష్టం వచ్చిందని వెల్లడించారు.కర్నాటక ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కారణంగానే లాభాల్లో ఉన్న రోడ్డు రవాణా సంస్థ నష్టాల్లో కూరుకుపోతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు ఉచిత ప్రయాణం ఎత్తివేస్తే తీవ్ర విమర్శలు వ్యక్తమవుతాయి. ఈ నేపథ్యంలో ఉచితాన్ని కొనసాగిస్తూనే ఆదాయం సమకూర్చుకునేందుకు చార్జీలను భారీగా పెంచాలని ఆ సంస్థ ప్రభుత్వానికి ప్రతిపాదన చేసింది. అంటే.. మహిళల ఉచిత ప్రయాణ భారాన్ని కూడా పురుషులే మోయాల్సిన పరిస్థితి నెలకొంది.. ఐదు గ్యారెంటీల పేరుతో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. గ్యారంటీలను అమలు చేస్తూ.. వాటితో జరిగే నష్టాన్ని పూడ్చుకునేందుకు ప్రజలపై పన్నుల భారం మోపుతోంది. వివిధ రకాల పన్నులు, ఇతరత్రా రూపాల్లో సామాన్యుడి జేబును గుల్ల చేస్తోంది. ఇప్పటికే గైడెన్స్ వ్యాల్యూ ట్యాక్స్, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, రవాణా వాహనాలపై అదనపు సెస్, ఈవీలపై లైఫ్ టైమ్ ట్యాక్స్ పెంచింది. గత నెలలో పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్‌ను దాదాపు 4 శాతం చొప్పున పెంచింది. దీంతో లీటర్ పెట్రోల్ ధర రూ.3, లీటర్ డీజిల్ ధర రూ.3.02 మేర పెరిగింది. మరోవైపు పాల ధరలను కూడా లీటర్, అర లీటర్ ప్యాకెట్లపై రూ.2 చొప్పున కర్ణాటక మిల్క్ ఫెడరేషన్(కేఎంఎఫ్) పెంచింది. ఇక ఇప్పుడు ఆర్టీసీ చార్జీలపై పడింది.ఒకవైపు ధరలు భారీగా పెంచుతున్న కాంగ్రెస్ సర్కార్.. ఇంకోవైపు అమలు చేస్తున్న గ్యారంటీలకు కత్తెర పెట్టే పనిలో పడింది. ఆంక్షలు, కోతలతో గ్యారంటీలను కుదించేస్తోంది. ఫ్రీ కరెంటు అని ఊదరగొట్టి ఛార్జీల పెంపునకు తెరతీశారు. మహిళలకు ఆర్థిక భరోసా ఇస్తామన్న 'గృహలక్ష్మి' స్కీమ్‌కు కొత్త ఆంక్షలు జోడించారని, ఆడబిడ్డలకు ఉచిత బస్సు సర్వీసులంటూ ఊరించిన 'శక్తి' స్కీమ్‌లో వయసు, వృత్తి అంటూ కొత్త పరిమితులు తెచ్చారని, నిరుద్యోగులకు భృతి కల్పిస్తామన్న 'యువనిధి', పేదలకు ఉచిత బియ్యమన్న 'అన్నభాగ్య' ఇలా ప్రతీ స్కీమ్‌లోనూ కోతలు విధిస్తున్నారు.తెలంగాణలో కూడా ఆరు నెలల క్రితం ఆరు గ్యారంటీలు, ఉచిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన ఏడాదికే ధరలను భారీగా పెంచిన అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వాన్నే.. త్వరలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిచే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే.. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు ఇస్తే.. అదే బాటలో తెలంగాణలో ఆరు గ్యారంటీలతో అధికారం చేపట్టింది. హామీల విషయంలో కర్ణాటక కాంగ్రెస్‌ను అనుసరించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రజలపై?పన్నుల భారం మోపడంలోనూ ఆ రాష్ట్ర ప్రభుత్వానే అనుసరిస్తుందంటున్నారు నిపుణులు.ఇక కర్ణాటకాలో ఆర్టీసీ చార్జీల పెంపుతో ప్రజలకు ఉచితాలపై ఉన్న భ్రమలను ఒక్క ట్వీట్‌తో పటాపంచలు చేశారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. 'ఉచితాలకు మోసపోతే రేపు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు, దీనికి ఉదాహరణగా కర్నాటకలో ఆర్టీసీ బస్ చార్జీల పెంపు' అని ట్వీట్ చేశారు. కర్నాటకలో ఉచిత ప్రయాణాల కారణంగా ప్రభుత్వంపై ఏటా రూ.295 కోట్ల భారం పడుతోందన్నారు. దానిని తగ్గించుకోవడానికి కొత్త ఎత్తుగడ వేసిందని తెలిపారు. అందులో భాగంగానే చార్జీలు పెంచుతోందని పేర్కొన్నారు. మహిళల ఉచిత ప్రయాణానికి పురుషులపై వడ్డింపు అన్నమాట అని తెలిపారు

# సాగర్.. డేంజర్ బెల్స్

హైదరాబాద్, తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ లో కూడా నిన్న పలుచోట్లు భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో హుస్సేన్ సాగర్ లో నీటి మట్టం చాలా కాలం తర్వాత గరిష్ఠ స్థాయికి చేరుకుంది. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, శానిటేషన్ సిబ్బందిని హుటాహుటిన రంగంలోకి దించారు. హుస్సేన్ సాగర్ గరిష్ఠ నీటిమట్టం 514.75 మీటర్లు కాగా... ప్రస్తుత నీటిమట్టం 513.41 మీటర్లుగా ఉంది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి పరిస్థితిని సమీక్షించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో ఉంటున్న వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నిన్న రాత్రి హైదరాబాద్ లో 8.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. వరదనీటి కారణంగా పలు ప్రధాన రహదారులపై అక్కడక్కడ ట్రాఫిక్ జామ్ అయింది. దీని కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు

ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ నీటి మట్టాలు దాదాపు పూర్తి స్థాయికి చేరుకున్నాయి. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, శానిటేషన్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి నిల్వలను తొలగించేందుకు కృషి చేస్తున్నారు.హైదరాబాద్ నగరంలో రాత్రి 10 గంటల వరకు సగటున 8.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రహదారులపై భారీగా వరద నీరు చేరింది. ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. కొన్ని చోట్ల కార్లు, ఆటోలతో పాటు ద్విచక్ర వాహనాలు వరదలో కొట్టుకుపోయాయి.

# 17 లక్ష సంవత్సరాల రామసేతు

చెన్నై, భారత్ ? శ్రీలంక మధ్య రామేసేతు వంతెన కాల్పనికం కాదని.. నిజంగానే ఉందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) నిర్ధారించింది. ఈమేరకు ఇస్రో శాస్త్రవేత్తలు అమెరికాకు చెందిన ఉపగ్రహం సహాయంతో తమిళనాడు వంతెనకు సంబంధించిన మ్యాప్ విడుదల చేశారు. భారత్?శ్రీలంక మధ్య ఉండే ఈ వంతెన పొడవు 29 కిలోఈటర్లు ఉంది. దీని ఎత్తు సముద్రగర్భం నుంచి 8 మీటర్లు ఉన్నట్లు నిర్ధారించారు. ఈ వంతెన తమిళనాడులోని రామేశ్వరం ద్వీపం ఆగ్నేయ దిక్కులోని ధనుష్కోటి నుంచి శ్రీలంక వరకు ఉందని తెలిపారు. దీప్వపంలోని తలైమన్నార్ వాయవ్య దిశ వరకు విస్తరించి ఉందని పేర్కొన్నారు. దీనిని సున్నపురాతితో నిర్మించినట్లు తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ సేతువు 99.98 శాతం నీటిలో మునిగిందని శాస్త్రవేత్తలు ప్రనకటించారు.దేవుడు, రాముడు, రామాయణం వంటి అంశాలపై దేశంలో ఇప్పటికీ ఆస్తికులు, నాస్తికుల మధ్య చర్చ జరుగుతూనే ఉంది. ఇలాంటి అంశాలలో ఒకటి రామసేతు. ఇది స్వయంగా రాముడే నిర్మించాడని కొందరు చెబుతుంటే ? కాదు సముద్రంలో సహజసిద్ధంగానే ఏర్పడిందని మరికొందరు వాదిస్తున్నారు. అయితే భారత్‌లో ఈ వంతెనను రామసేతు అని పిలుస్తుండగా, శ్రీలంకలో అడాంగ పాలం అని పిలుస్తారు. దీనినే ఆడమ్స్ బ్రిడ్జ్ అని కూడా అంటారు. దీని ఆధారంగానే గతంలో రామసేతు సినిమా తెరకెక్కించారు.ఇక రామసేతు వయసు 17 లక్షల ఏళ్లు ఉంటుందని అంచనా. రావణుడు సీతను అపహరించడంతో ఆమెను రక్షించడానికి రాముడు లంకకు వెళ్లే క్రమంలో తన వానర సైన్యంతో కలిసి రాళ్లతో ఈ వంతెనను నిర్మించాడనేది చాలామంది విశ్వాసం. సుమారు 30 మైళ్ల పొడవైన ఈ వంతెన ఎలా నిర్మితమైంది అన్నది మాత్రం ఇప్పటికీ అంతుచిక్కని ప్రశ్నే. అయితే దీనిపై తాజాగా ఇస్రో శాస్త్రవేత్తలు క్లారిటీ ఇచ్చారు. ఇది నిర్మించినదే అని తేల్చారు. సహజ సిద్ధంగా ఏర్పడలేదని ప్రకటించారు.ఇదిలా ఉంటే వంతెన కోసం వాడిన రాళ్ల రహస్యంపనా అనేక పరిశోధనలు జరిగాయి. పగడపు, సిలికా రాళ్లు వేడెక్కినపుడు వాటిలోకి గాలి చేరి అవి తేలికగా మారి నీటిపై తేలుతాయని, అలాంటి రాళ్లతోనే ఈ వారధి నిర్మించాలరి కొందరు పేర్కొంటున్నాడు. సహజంగానే ఏర్పడి ఉండొచ్చనేది కొందరు శాస్త్రవేత్తల అభిప్రాయం. ఇక ఈవంతెన ప్రాంతంలో సముద్రంలో ఆటుపోట్లు అత్యంత తీవ్రంగా ఉంటాయి. ఇక 2004 వచ్చిన సునామిని కూడా రామసేతు తట్టుకుని నిలబడింది. అయితే కొన్ని రాళ్లు రామేశ్వరం ప్రాంతంలో కనిపించాయట. ఇప్పటికీ ఆ ప్రాంతంలో నీటిపై తేలే రాళ్లు కనిపిస్తాయి. వాటిని చూడటానికి చాలా మంది రామేశ్వరం వెళతుంటారు.ఇదిలా ఉంటే.. రామసేతు నిర్మాణంపై అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా క ఊడా పరిశోధనలు చేసింది. శాటిలైట్ల ద్వారా తీసిన ఛాయాచిత్రాల్లో 30 మైళ్ల పొడవున రాళ్లు పేర్చి ఉన్నట్లుగా కనిపిస్తుందని ప్రకటించింది. ఇది మానవ నిర్మితం అని మాత్రం నాసా ఎప్పుడూ ధ్రువీకరించలేదు. ఇక 2017 డిసెంబర్‌లో అమెరికాకు చెందిన సైన్స్ ఛానెల్? 30 మైళ్లకు పైగా పొడవున్న రామసేతు మానవ నిర్మితమని ప్రకటించడం ద్వారా మరోసారి చర్చకు తెరలేపింది. ఇక రామసేతు సహజ సిద్ధంగా ఏర్పడినట్లు లేదని, అక్కడి ఇసుక సహజంగా ఉన్నదే అయినా దానిపై పేర్చిన రాళ్లు మాత్రం వేరే చోటు నుంచి తీసుకొచ్చి పేర్చినట్టుగా ఉన్నాయని పురాతత్వ శాఖకు చెందిన డాక్టర్ అలెన్ లెస్టర్ తెలిపారు.

ఈ ఇసుక 4వేల ఏళ్ల నాటిదని, రాళ్లు 7 వేల ఏళ్ల నాటివని పరిశోధనలో తేలిందని చెప్పారు.ఇదిలా ఉంటే.. రామసేతు రాజకీయంగా కూడా కొన్నేళ్లు బాగా రగిలిన అంశమే. 2005లో యూపీఏ ప్రభుత్వం సేతు సముద్రం షిప్ కెనాల్ ప్రాజెక్టులో భాగంగా 12 మీటర్లలోతు, 300 మీటర్ల వెడల్పు ఉన్న కాలువను తవ్వేందుకు అనుమతి ఇచ్చింది. గల్ఫ్ ఆఫ్ మున్నార్‌ను లోతుగా తవ్వి నౌకల రాకపోకలు సాగించేలా మార్చాలని గతంలో యూపీఏ సర్కారు భావించింది. ఈ ప్రాజెక్టు ద్వారా అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య ప్రయాణించడానికి ఓ మార్గం ఏర్పడుతుంది. ప్రాజెక్టు పూర్తయితే శ్రీలంక చుట్టూ తిరిగే అవసరం ఉండదు. ప్రయాణ సమయం, ధనం రెండూ ఆదా అవుతాయని అంచనా వేశారు. అయితే ఈ మార్గం ఏర్పడాలంటే రామసేతును బద్దలు కొట్టాల్సి వస్తుండడంతో హిందూ సంస్థలు ఈ ప్రాజెక్టును వ్యతిరేకించాయి. భారత్, శ్రీలంకకు చెందిన పర్యావరణ వేత్తలు ఈ ప్రాజెక్టు చేపడితే సముద్ర పర్యావరణం దెబ్బ తింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# చేయి పట్టుకోనేందుకు మరో పదిమంది రెడీ

హైదరాబాద్, పదేళ్ల పాటు గులాబీ పార్టీకి కంచుకోటగా ఉన్న ఆ జిల్లా ఇప్పుడు ఖాళీ అవుతోంది. కనీసం జెండా మోసే నాయకుడు లేరన్నట్లుగా పరిస్థితి మారింది. ఇప్పటికే ఓ ఓఒం హస్తం గూటికి చేరగా.. మరో 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. అదే జరిగితే పార్టీ పరిస్థితి ఏంటని గులాబీనేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జోగులాంబ గద్వాల జిల్లా పదేళ్లుగా ఃఖీకు కంచుకోటగా ఉండేది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోక వచ్చిన తర్వాత సీన్ పూర్తిగా మారిపోయింది. ఉద్యమపార్టీగా, తెలంగాణ సాధించిన పార్టీ అని చెప్పుకున్న ఃఖీ నేతలు.. పదేళ్లు అధికారంలో తిరుగులేని విధంగా తమ హవా సాగించారు. గులాబీ జెండాను రెపరెపలాడించిన బీఆర్ఎస్ పరిస్థితి గద్వాల జిల్లాలో అగమ్యగోచరంగా మారింది. ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 12 కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంటే రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. అలంపూర్ నుంచి ఎలాంటి గుర్తింపు లేని ఃఖీ అభ్యర్థి విజయుడి విజయం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.గద్వాల నుంచి బీఆర్ఎస్ ఓఒంగా విజయం సాధించిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఇటీవల తన గురువు అయిన మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక.. పార్టీ బాధ్యతలు మోయాల్సిన అలంపూర్ నుంచి బీఆర్ఎస్ ఎంఎల్ఏగా విజయం సాధించిన విజయుడు, ఎంఎల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కూడా త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు టాక్ వినిపిస్తోంది. అదే జరిగితే జోగులాంబ గద్వాల జిల్లాలో కారు పార్టీ పూర్తిగా ఖాళీ అయినట్లే. .దీనితో జిల్లాలో బీఆర్ఎస్ జెండా మోసే నాయకుడేవరనే సందేహాలు వ్యక్తమౌతున్నాయి.అలంపూర్ నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ పార్టీల కన్నా వ్యక్తుల ప్రభావమే ఎక్కువ. ఆ వ్యక్తులు ఎటు వైపు మొగ్గు చూపితే ఆ పార్టీలదే విజయం. ఇప్పుడు పరిస్తితులు పూర్తిగా మారిపోతున్నాయట. తాజా రాజకీయాల నేపథ్యంలో అన్ని మండలాల్లోనూ ఃఖీలో కొనసాగుతున్న నేతలంతా ఇప్పుడు అయోమయంలో పడ్డారట. పార్టీపై పట్టు ఉన్నవారంతా వెళ్లిపోతే తమ పరిస్థితి ఏంటనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం, మాజీ ఎంపీ మంద జగన్నాథంతో పాటు అలంపూర్ ఎంఎల్ఏ టికెట్ కోసం చివరి వరకూ ప్రయత్నించిన మాజీ ఎంఎల్ఏ అబ్రహం కాంగ్రెస్ గూటికి చేరారు. తరువాత జరిగిన పరిణామాల్లో మంద జగన్నాథం.. ఖాఖ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం మళ్లీ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు. మరోవైపు.. మాజీ ఎంఎల్ఏ అబ్రహం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. పార్లమెంటు ఎన్నికలకు ముందు ఖీా ప్రవీణ్ కుమార్ బీఎస్పీకి రాజీనామా చేసి.. ఃఖీలో చేరి నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు చల్లా విజయుడు పార్టీ మారితే నియోజకవర్గ బరువు బాధ్యతలవప.. ఖీా ప్రవీణ్ కుమార్ తీసుకుంటూరా.. తిరిగి మంద జగన్నాథానికి ఇస్తారా అనే చర్చ సాగుతోంది.తాజాగా గులాబీ అధినేతకు షాక్ ఇచ్చేందుకు మరికొంతమంది ఓఒంలు సిద్ధమయ్యారు. ప్రత్యేకించి గ్రేటర్‌లో ఆపరేషన్ ఆకర్ష్‌పై ఫోకస్ పెట్టారు. త్వరలోనే కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్‌గౌడ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కారు దిగనున్నారు. అదేబాటలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ లు ఉన్నారు. ఎమ్మెల్యేల వలసల్ని ఆపేందుకు కేసీఆర్ చేస్తున్న బుజ్జగింపులు పనిచేయడం లేదు. నియోజకవర్గ అభివృద్ధే ముఖ్యమని ప్రజాప్రతినిధులు తేల్చి చెబుతున్నారు.త్వరలో మరో 17 మంది చేరికతో కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ఎల్పీ విలీనం కానుంది. అటు అసెంబ్లీలో ఇప్పటికే కాంగ్రెస్ బలం 75కు చేరింది.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో 14 వ వార్డు స్పెషల్ డ్రైవ్ కింద మురికి కాలువలు, నాలా పనులను పరిశిలించారు.

ఈ సంధర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఆరోగ్యం కాపాడుకోడానికి కాచి వడపోసిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్‌తో క్లోరినేషన్ చేయాలన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చని పేర్కొన్నారు. వర్షం నీరు నిల్వ ఉన్నచోట ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. అధికారులు పట్టణ పరిశుభ్రత పాటించాలి. మున్సిపల్ అధికారులు పట్టణంలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీలు, ఖాళీ స్థలంలో చెత్త చెదారం, శుభ్రపరిచి ప్లాస్టిక్ కవర్లు నివారించడానికి చర్యలు చేపట్టాలన్నారు. వీధులలో బ్లీచింగ్, ఫాగింగ్ చేపట్టాలని, మున్సిపల్ అధికారులు సంన్వయంతో పని చేసి సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కూతురు పద్మ శేఖర్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**